

ప్రతీ పేద కుటుంబానికి పక్కా ఇల్లు ఇస్తాం..

● సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి



ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న సుడా చైర్మన్ కొమటి రెడ్డి నరేందర్ రెడ్డి

కరీంనగర్ రూరల్, అక్టోబర్ 13 (ఆంధ్రజ్యోతి): ప్రతి నిరుపేద కుటుంబానికి పక్కా ఇల్లు మంజూరు చేస్తా మని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. సోమవారం కరీంనగర్ శివారు బొమ్మకల్‌తో పాటు, కరీంనగర్ రూరల్ మండలం చెర్లబూత్కూర్, మొ గ్దుంపూర్, చామనపల్లి గ్రామాల్లో ఇంది రమ్మ ఇళ్లకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాం గ్రెస్ ప్రభుత్వం పేదల సంసక్షేమానికి కట్టుబడి ఉంద న్నారు. అర్హులందరికీ రాబోయే రోజుల్లో తప్పకుండా మంజూరు చేస్తామని భరోసా ఇచ్చారు. కార్య క్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాయిని తిరుపతి, మండల శాఖ అధ్యక్షుడు కాంరెడ్డి రాంరెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ బీరం ఆంజనేయులు, మీసాల సాయిలు, గంగయ్య, నరసయ్య, కూర నరేష్‌రెడ్డి, బుర్ర నారాయణ, రంగయ్య, జగ్గాని కనుకయ్య, శంకరయ్య, బుర్ర గంగయ్య, రామస్వామి, దామోదర్ రెడ్డి, దిలీప్ రెడ్డి, బూసా సాయి, రాము, సదర్శన్, బుర్ర హరీష్ పాల్గొన్నారు.



ఎక్స్‌టెన్షనా..? ఎన్నికలా..!

ముగిసిన పాలకవర్గ పదవీకాలం

● హైకోర్టు తీర్పుపై ఉత్కంఠ

● అర్బన్ బ్యాంకుపై కాంగ్రెస్ నేతల ఆశలు

కరీంనగర్ టౌన్, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): ది కరీంనగర్ సహకార అర్బన్ బ్యాంకు పాలకవర్గ ఎన్నికలపై సస్పెన్స్ కొనసాగుతోంది. 2017 ఏప్రిల్‌లో పాలకవర్గ పదవీకాలం ముగిసింది. ఎనిమిది సంవత్సరాలుగా పాలకవర్గ ఎన్నికలు నిర్వహించకుండా గతంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఇన్‌చార్జి పాలకవర్గాన్ని నియమించింది. ప్రస్తుత 13 మందితో కూడిన ఇన్‌చార్జి పాలకవర్గ పదవీకాలం మంగళవారంతో ముగిసింది. అర్బన్ బ్యాంకు ఎన్నికలు, సభ్యత్వాలపై హైకోర్టులో వేసిన కేసులపై విచారణ జరిపిన న్యాయస్థానం మంగళవారం తీర్పు ఇచ్చే అవకాశముందని చెబుతున్నారు. బ్యాంకు సభ్యులు, ఖాతాదారుల్లో తీర్పు కోసం ఉత్కంఠతో ఎదురు చూస్తున్నారు. పాలకవర్గ ఎన్నికలను నిర్వహించేందుకు సహకార చట్టం ప్రకారం ఇప్పటికే అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

● పలు కేసులు.. వివాదాలు

2007-17 వరకు అధి కారంలో ఉన్న పాలక వర్గ సభ్యులు నిబంధ నలకు విరుద్ధంగా సభ్యత్వాలు ఇవ్వడమే కాకుండా ఓ టరు జాబితాదిద్దడం వంటి అవకతవకలకు పాల్ప డ్డారని డీసీవోకు ఫిర్యాదు చేశారు. వారిపై చర్య తీసుకోవడంతోపాటు వారి సభ్యత్వాలను రద్దు చేయాలని కోరారు. విచారణ జరిపిన అధికారులు గత పాలకవర్గంపై చర్యతీసుకోవాలంటూ ప్రస్తుత ఇన్‌చార్జి కమిటీకి సూచించారు. డీసీవో ఇచ్చిన ఆదేశాల మేరకు చర్యలు తీసుకోవడం లేదంటూ ఒకరు కోర్టును ఆశ్రయించడంతో కోర్టు నాలుగు వారాల్లో గత పాలక వర్గంపై చర్య తీసుకోవా లని ఆదేశించింది. గత ఆగస్టు 27న బ్యాంకు సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించింది. ఆ రోజు సభకు కోరం సభ్యులు హాజరుకాక పోవడంతో వారంరోజులు వాయిదా వేశారు. తిరిగి సెప్టెంబరు 3న సర్వసభ్య సమా వేశాన్ని నిర్వహించారు. ఆ సమావేశంలో కోర్టు ఆదేశాల మేరకు గత పాలక వర్గంలోని 15 మంది సభ్యత్వాలను రద్దు చేస్తూ తీర్మానించారు. కోరంకు సరిపడా సభ్యులు రాక పోవడంతో సభ జరుగ లేదని, వారి సభ్యత్వాల రద్దు ఎలా చేస్తారంటూ డీసీవో ఆ తీర్మానంపై చర్యలు తీసుకోకుండా పెండింగ్‌లో పెట్టారు. బ్యాంకు బైలా ప్రకారం వాయిదా వేసిన సమావేశాన్ని వారం రోజుల్లో తిరిగి నిర్వహిస్తే కోరం లేకున్నా నిర్ణయం తీసుకునే అధికారముందని, ఈ సమావేశంలో గత పాలకవర్గ సభ్యులు కూడా పాల్గొని ప్రసంగించా రని, సభ జరుగలేదనడం సరికాదంటూ పాలక వర్గం తప్పు బట్టింది. పర్సన్ ఇన్‌చార్జి చైర్మన్ గడ్డం విలాస్‌రెడ్డి డీసీవో నిర్ణయాన్ని తప్పుపడుతూ సర్వసభ్య సమా వేశంలో తీసుకున్న నిర్ణయాన్ని సమర్థిస్తూ కోర్టును ఆశ్రయించారు. ప్రస్తుత పాలక వర్గానికి చెదిన 15 మంది సభ్యులు తమ పేర్లను ఓటరు లిస్టులో నుంచి తొలగించ,డం అక్రమమం టూ కోర్టులో మరొక కేసు వేశారు. ఇలా నాలుగు కేసులతో ఎన్నికల ప్రక్రియ నిలిచిపోయింది. ఈ



(మిగతా 8వ పేజీలో)

● 9,300 మంది సభ్యులకు ఓటు హక్కు

కరీంనగర్ ప్రధాన కేంద్రంగా ఉన్న అర్బన్ బ్యాంకుకు జగిత్యాల, గంగాధరలో శాఖలు ఉన్నాయి. ఈ బ్యాంకులో 9,300 మంది సభ్యులు ఓటు హక్కు కలిగి ఉన్నారు. ఓటరు జాబితాతోపాటు ఇతర ఏర్పాట్ల ప్రతిపాదనలను ఇప్పటికే సహకార శాఖకు అధికారులు పంపించారు. బ్యాంకు సభ్యుడు ఒకరు ప్రస్తుతం ఉన్న ఇన్‌చార్జి పాలక వర్గాన్ని రద్దు చేసి, అధికారులతో ఇంచార్జి కమిటీ వేసి పాలకవర్గ ఎన్నికలను నిర్వహించాలని హైకోర్టులో కేసు వేశారు.

దీనిపై హైకోర్టు విచారణ జరి పి 10 వారాల్లో ఎన్నికలు నిర్వహించాలని రెండు నెలల క్రితం కోర్టు అధికారులను ఆదేశించింది. దీం తో అధికారులు ఓటరు జాబితాతోపాటు ఎన్నికల ప్రపోజల్స్‌ను సహకారశాఖకు, కోర్టుకు సమర్పించారు.

ప్రజావాణికి 271 దరఖాస్తులు



ప్రజావాణిలో విజ్ఞప్తులను స్వీకరిస్తున్న కలెక్టర్ పమేలాసత్పతి

సుభాష్‌నగర్, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): ప్రజావాణి కార్యక్రమానికి 271 దరఖాస్తులు వచ్చినట్లు కలెక్టర్ పమేలాసత్పతి తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లాలోని వివిద ప్రాంతాల నుంచి వచ్చిన వారి వచ్చిన అర్జీదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. వారి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాఖడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్‌దేశాయ్, డీఆర్వో వెంకటేశ్వర్లు, కరీంనగర్ ఆర్డీవో మహేశ్వర్, హుజూరాబాద్ ఆర్డీవో రమేశ్ పాల్గొన్నారు.

● కోర్టు ఇంజక్షన్ ఆర్డర్ ఇచ్చినా హద్దులు ఏర్పాటు చేశారు..

- గొసుకుల కొమురయ్య, చొప్పదండి



కొలిమికుంట గ్రామ శివారులోని నా భూమి వివాదానికి సంబం దించిన కేసు కోర్టులో ఉంది. ఈ భూమికి సంబంధించి కోర్టు ఇంజక్షన్ ఆర్డర్ ఇచ్చింది.. అయినా ప్రభుత్వ అధికారులు నా భూమిలోకి వచ్చి హద్దులకు సంబందించిన ఖనిలను అక్రమంగా ఏర్పాటు చేశారు. తండ్రి నుంచి నాకు వారసత్వంగా వచ్చిన ఈ భూమిని ఎన్నో ఏళ్లుగా సాగు చేసుకుంటున్నాను. పట్టాదారు పుస్తకం, ఎఫ్ఎంబీ నక్ష బీ1 ఉంది. భూభారతిలోనూ నా పేరే ఉంది. ఈ భూమిలోకి కొందరు వ్యక్తులు అక్రమంగా చొరబడి దౌర్జన్యం చేయడంతో కోర్టులో కేసు వేశారు. కోర్టు ఇంజక్షన్ ఆర్డర్ జారీ చేసింది. కేసు కోర్టులో ఉండగా ల్యాండ్ రికార్డు ఏడీ, తహసీల్దార్ ఎలాంటి నోటీసు ఇవ్వకుండా నా భూమిలోకి వచ్చి దౌర్జన్యంగా ఖనిలు పాతారు. దీనిపై తగిన చర్యలు తీసుకుని న్యాయం చేయాలి.

● సదరం సర్టిఫికెట్ ఇప్పించండి...

- పల్లె లింగయ్య, శంకరపట్నం



నడవలేని స్థితిలో ఉన్నాను..గతంలో 500 రూపాయల వికలాంగుల పించన్ వచ్చేది. పించన్ పెరిగిన సదరం సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేస్తే ఇవ్వలేదు. దీంతో వచ్చే 500 రూపాయలు ఆగిపోయాయి. నాకు ఇద్దరు కుమార్తెలు. చిన్న కుమార్తె మానసిక దివ్యాంగురాలు. ఎలాంటి ఆదాయం లేదు. కుటుంబాన్ని పోషించుకోవడానికి ఇబ్బందులు పడుతున్నా. సదరం సర్టిఫికెట్ ఇప్పించి సహాయం చేయండి.

కొరియర్, కార్గో సెంటర్లలో ఆకస్మిక తనిఖీలు

● పోలీసు జాగిలాలతో పార్సల్స్ తనిఖీ



ఆర్టీసీ కార్గో, కొరియర్ కార్యాలయాల్లో తనిఖీలను పర్యవేక్షిస్తున్న సీపీ

కరీంనగర్ క్రైం, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): పోలీస్ కమిషనరేట్ పరిధిలోని టౌన్ డివిజన్‌లో ఉన్న కొరియర్ ఆఫీసులు, కార్గో సెంటర్లు, పార్సెల్ సెంటర్లలో పోలీసులు సోమవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలను పోలీసు కమిషనర్ గౌస్‌ఆలం బస్టాండ్ ఆర్టీసీ కార్గో కార్యాలయం వద్ద పర్యవేక్షించారు. నిషేధిత వస్తువుల అక్రమ రవాణాను గుర్తించేందుకు ఈ తనిఖీల్లో ప్రత్యేకంగా శిక్షణ పొందిన పోలీసు జాగిలాలు రాంబో (ట్రాకర్), లియో (నార్కోటిక్), షైకి, టైసన్(స్నిఫర్) పాల్గొన్నాయి. టౌన్ డివిజన్ పరిధిలోని కిసాన్ నగర్, బొమ్మకల్ చౌరస్తా, హౌసింగ్ బోర్డు కాలనీ, రాంనగర్, ముకరంపుర, జ్యోతి నగర్, కాశ్మీర్ గడ్డ, గోదాంగడ్డ ప్రాంతాల్లోని కొరియర్, కార్గో కార్యాలయాల్లో ఏకకాలంలో తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా సీపీ గౌస్‌ఆలం మాట్లాడుతూ కొరియర్, కార్గో మార్గాల ద్వారా అబ్జెక్షన్ మెటీరియల్ అయిన నిషేధిత మాదక ద్రవ్యాలు, గంజాయి, ఎక్స్‌ప్లోజివ్స్, ఫైర్ ఆర్మ్స్ అక్రమంగా రవాణా చేస్తున్నారనే అనుమానంతో ఈ తనిఖీలు నిర్వహించా మన్నారు. ప్రజలు పోలీసులకు సహకరించి, అనుమానాస్పద పార్సె ల్‌లు లేదా కార్యకలాపాల గురించి సమాచారం అందించాలని సీపీ కోరారు. కార్యక్రమంలో టౌన్ ఏసీపీ వెంకటస్వామి, ఇన్‌స్పెక్టర్లు రాంచందర్‌రావు, సృజన్‌రెడ్డి, జాన్‌రెడ్డి, పుల్లయ్య పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి సెపక్ తక్రాలో
సత్తా చాటిన క్రీడాకారులు
7

నిరుపయోగంగా
వారసంత సముదాయం
● గ్రామీణుల సౌకర్యార్థం నిర్మాణం
6
● ప్రారంభించినా వినియోగంలోకి రాని వైనం

డీసీసీ అధ్యక్ష పదవికి భారీగా దరఖాస్తులు

● జిల్లాకు చేరుకున్న పరిశీలకులు

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్)

కాంగ్రెస్ పార్టీ జిల్లా కమిటీ, నగర కమిటీల అధ్యక్ష పదవులను భర్తీ చేయాలని నిర్ణయించింది. ఈ పదవులకు దరఖాస్తుల స్వీకరణ సోమవారం ప్రారంభమైంది. ఈ పదవులను ఆశిస్తూ ఆ పార్టీకి చెందిన నాయకులు పెద్ద ఎత్తున దరఖాస్తులు సమర్పించారు. దరఖాస్తుల స్వీకరణతోపాటు జిల్లాలో పర్యటించి నాయకులు, పార్టీ శ్రేణుల అభిప్రాయాలను సేకరించి ఆరు పేర్లతో అధిష్ఠానానికి ప్రతిపాదనలు సమర్పించేందుకు ఏఐసీసీ, టీపీసీసీ పరిశీలకులను నియమించింది. ఏఐసీసీ పరిశీలకుడు, ఎమ్మెల్యే శ్రీనివాస్ మనే, టీపీసీసీ పరిశీలకులుగా టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణ, చిట్ల సత్యనారాయణరెడ్డి సోమవారం సాయంత్రం దరఖాస్తులు స్వీకరించారు. ఆశావహులు డీసీసీ కార్యాలయ కార్యదర్శులకు దరఖాస్తులు సమర్పించాలని ప్రస్తుత డీసీసీ అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణ ప్రకటించడంతో (మిగతా 8వ పేజీలో)



జిల్లా అధ్యక్ష పదవికి దరఖాస్తు చేసుకుంటున్న కోమటిరెడ్డి పద్మాకర్‌రెడ్డి

శ్మశానవాటికల్లో దీపావళి ఏర్పాట్లు చేయండి

● మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్‌దేశాయ్



దీపావళి ఏర్పాట్లపై సూచనలిస్తున్న మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్‌దేశాయ్

కరీంనగర్ టౌన్, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): నగరపాలక సంస్థ పరిధిలోని శ్మశానవాటికల్లో దీపావళి సందర్భంగా ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్‌దేశాయ్ అధికారులను ఆదేశించారు. సోమవారం వ్యవసాయ మార్కెట్ సమీపంలోని స్మశాన వాటికను సంద ర్శించి ఏర్పాట్లపై సూచనలు చేశారు. పిచ్చిమొక్కలను తొలగించి చదను చేసి శుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎంహెచ్‌వో సుమన్, సానిటరీ సూపర్‌వైజర్ శ్యామ్ పాల్గొన్నారు.

మద్యం దుకాణాలకు 151 దరఖాస్తులు



కరీంనగర్ క్రైం, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని 94 మద్యం దుకాణాలకు ఇప్పటి వరకు 151 దరఖాస్తులు అందాయి. సోమవారం 42 దరఖాస్తులు వచ్చాయని జిల్లా ఎక్సైజ్ సూపరిం టెండెంట్ పి శ్రీనివాసరావు తెలిపారు. దరఖాస్తు చేసుకునేందుకు ఈ నెల 18న సాయంత్రం 5 గంటల వరకు గడువు ఉన్నది.

రూ. 6,400 పలికిన పత్తి ధర

● నాలుగు రోజుల వ్యవధిలో రూ. 600 తగ్గుముఖం

జమ్మికుంట, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): జమ్మికుంట వ్యవసాయ మార్కెట్లో క్వింటాల్ పత్తి ధర 6,400 రూపాయలు పలికింది. సోమవారం మార్కెట్ యార్డుకు 174 మంది రైతులు 1,408 క్వింటాళ్ల విడి పత్తి, 28 మంది రైతులు 43 క్వింటాళ్ల గోనె సంచుల్లో విక్రయానికి తీసుకు వచ్చారు. ప్రైవేట్ ట్రేడర్స్ బహిరంగ వేలం ద్వారా గరిష్ఠ ధర 6,400, కనిష్ఠ ధర 5,500 రూపాయలు చెల్లించి పత్తి కొన్నారు. మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం కొనుగోళ్లను పర్యవేక్షించారు. గత గురువారం క్వింటాల్ ఏడు వేలు పలికిన పత్తి ధర నాలుగు రోజుల వ్యవధిలో క్వింటాల్‌కు 600 రూపాయలు తగ్గింది. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.



మార్కెట్‌కు వచ్చిన పత్తి (ఫైల్)



కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు

సీజేఐపై దాడి చేసిన వ్యక్తిని వెంటనే అరెస్టు చేయాలి

సుభాష్‌నగర్, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ బీఆర్ గవాయిపై దాడి చేసిన వ్యక్తిని వెంటనే అరెస్టు చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జి మంద రాజు, జిల్లా అధ్యక్షుడు బెజ్జంకి అనిల్ డిమాండ్ చేశారు. సోమవారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 7న సుప్రీం కోర్టు న్యాయమూర్తి బీఆర్ గవాయి బెంచ్‌పై ఉండి లాయర్ల వాదనలు వింటున్న తరుణంలో రాకేష్ కిషోర్ అనే వ్యక్తి తన బూటు విసిరి దాడికి పాల్పడ్డారన్నారు. చీఫ్ జస్టిస్‌పై జరిగిన దాడి అనాగరికమైనదని, ఇది రాజ్యాంగంపై జరిగిన దాడిగానే ఉందన్నారు. ఈ దాడి సమస్త భారతీయులను దిగ్భ్రాంతికి గురిచేసిందని, దళి పీడిత వర్గాల ప్రజలను తీవ్ర మనోవేదనకు గురి చేసిందన్నారు. దేశ ప్రజలు ఈ దాడిని ఖండించాలని కోరారు. దళితుడైన బీఆర్ గవాయి సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ కావడం కొన్ని ఆధిపత్య శక్తులు జీర్ణించుకోలేకపోతున్నాయని ఆరోపించారు. అందుకే అహంకారపూరితంగా ఈ దాడికి తెగబడ్డారన్నారు. దాడికి పాల్పడిన వ్యక్తిపై తక్షణమే కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని, ఈ దాడి వెనుక ఉన్న శక్తులను గుర్తించి సమగ్ర విచారణ జరిపి వారికి శిక్ష పడేలా తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తునికి వసంత్, కనకం అంజిబాబు, కొత్తూరి రాజయ్య, తడగొండ శంకర్, చిలుముల రాజయ్య, ఎల్కపల్లి పోలు, దండు వరలక్ష్మి, బొద్దుల వాణి, దండు అంజయ్య, అంతడుపుల సంపత్, అలువాల సంపత్ రేపాక బాబు, అంబాల మధునయ్య, కనకం నరేష్, శనిగరపు కొమురయ్య, కనుకుంట్ల శ్రీనివాస్, కల్లెపల్లి కొమురయ్య, అన్నివేని కౌసల్య, దేవసాని ప్రియదర్శిని పాల్గొన్నారు.

బకాయిలు చెల్లించి ప్రాణాలు కాపాడండి



కొవ్వొత్తులతో నివాళులర్పిస్తున్న రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు

గణేశ్‌నగర్, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): రిటైర్డ్ ఉద్యో గుల, ఉపాధ్యా యుల పరిస్థితి దయనీయంగా మారిందని, ఉద్యోగంలో ఉన్న సమయంలో దాచుకున్న డబ్బులు అత్యవసర సమయాల్లో అందక ప్రాణాలు పోతున్నాయని రేవా జిల్లా అధ్యక్షుడు కోహెడ చంద్రమౌళి ఆవేదన వ్యక్తం చేశా రు. బకాయిలు అందక ప్రాణా లు పోయిన రిటైర్డ్ ద్యోగులకు సోమవారం సాయంత్రం తెలం గాణ చౌక వద్ద రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్(రేవా) ఆధ్వర్యంలో కొవ్వొ త్తులతో నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా కోహెడ చంద్ర మౌళి మాట్లాడుతూ 2024 మార్చి నుంచి ఇప్పటివరకు రాష్ట్రంలో 26 మంది రిటైర్డ్ చనిపోయార న్నారు. కొంతమంది చావు బ్రతుకులతో హాస్పిటల్లో కొట్టుముట్టా డుతున్నారని, ప్రభుత్వం వారికి రావాల్సిన బకాయిలు చెల్లించి ప్రాణాలు కాపాడాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా ప్ర .దాన కార్యదర్శి సుంకిశాల ప్రభాకర్‌రావు మాట్లాడుతూ చనిపోయిన పెన్షనర్లకు బకాయిలు, ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేవారు. జిల్లా ఉపాధ్యక్షుడు గద్దె జగదీశ్వర చారి మాట్లా డుతూ ప్రభు త్వం వెంటనే పెన్షనర్ల బకా యిలు చెల్లించకపోతే జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికలలో రేవా నుంచి అత్యధిక సంఖ్యలో నామినేషన్లు వేస్తామని హె చ్చరించారు. కోశాధికారి కన పర్తి దివాకర్ మాట్లా డుతూ పెన్షనర్లకు రావలసిన బకా యిలు ఏక మొత్తంగా చెల్లిం చాలని కోరారు. కార్య క్రమంలో రేవా నాయకులు ప్రభాకర్, వెంకట్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, శ్రీనివాసస్వామి, వెంకటరెడ్డి, చంద్ర మౌళి, నరసయ్య ,రవీంద్ర కుమార్ రెడ్డి, రామన్న, రవీందర్, రవీందర్రావు జాలి మహేందర్ రెడ్డి, సత్యనారాయణ, కరుణాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఇద్దరు కూలీల మధ్య ఘర్షణ.. ఒకరి మృతి

చిగురుమామిడి, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చిన్నముల్కనూర్‌లో గల శాతవాహన బ్రీడింగ్ హేచరీస్ ప్రైవేట్ కంపెనీలో సోమవారం ఇద్దరు కూలీలు ఘర్షణ పడగా.. అందులో ఒకరు మృతి చెందినట్లు ఎస్సై కె స్వాతి తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. కంపెనీలో పనుల చేస్తున్న పశ్చిమబెంగాల్‌కు చెందిన దాసోసోరెన్, ఖాన్ అనేవ్యక్తులు ఘర్షణ పడ్డారు. అందులో ఖాన్ అనేవ్యక్తి దాసో సోరెన్‌ను మొదటి అంతస్తు నుంచి కిందికి తోసి వేశాడు. దీంతో అతని తలకు తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమ్మిత్తం అతన్ని కరీంనగర్‌కు 108లో తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందినట్లు తెలిపారు. సూపర్‌వైజర్ ఎస్‌కె అర్షిత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. సంఘటన స్థలాన్ని తిమ్మాపూర్ సీఐ గడ్డం సదన్‌కుమార్ పరిశీలించారు.

ఉరి వేసుకొని ఒకరి బలవన్మరణం

చిగురుమామిడి, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): మండలంలోని సీతారాంపూర్ గ్రామానికి చెందిన మిడిదొడ్డి శ్రీనివాస్(45) జీవితంపై విరక్తిచెంది ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై కె స్వాతి తెలిపారు. ఆమె తెలిపిన వివరాలిలా ఉన్నాయి.. శ్రీనివాస్ కొద్ది రోజులుగా మద్యానికి బానిసయ్యాడు. దీంతో అతనితో గొడవపడి ఎనిమిది నెలల క్రితం భార్య గీత తన తల్లి గారి ఇంటికి వెళ్లిపోయింది. ఈ క్రమంలో జీవితంపై విరక్తిచెందిన శ్రీనివాస్ సోమవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడికి కొడుకు, కూతురు ఉన్నారు. మృతుడు శ్రీనివాస్ కొడుకు అరవింద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

మానేరువాగులో పడి ఒకరి మృతి

ఇల్లంతకుంట, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పొత్తూరు గ్రామానికి చెందిన బండారి వెంకటయ్య(48) అనే కూలీ స్నానానికి వెళ్లి మానేరువాగులో పడి మృతిచెందినట్లు అదనపు ఎస్సై లక్పతి తెలిపారు. వెంకటయ్య గ్రామంలో హమాలీ పనిచేస్తూ జీవిస్తుంటాడు. కొంతకాలంగా మూర్ఛవ్యాధితో బాధపడుతున్నాడు. ఆదివారం సాయంత్రం పనిచేసి గ్రామసమీపంలోని మానేరువాగులోకి స్నానానికి వెళ్లాడు. బట్టలు ఉతికి సైకిల్‌పై ఆరవేశాడు. రాత్రి ఇంటికి రాకపోయేసరికి కుటంబీకులు గాలించారు. సోమవారం ఉదయం గ్రామస్థులు వాకింగ్‌కు మానేరు వంతెనపైకి వెళ్లగా నీటిలో మృతదేహం కనిపించింది. మృతుడి భార్య లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

గోదావరి నదిలో పడి యువకుడి మృతి


సూరి(ఫైల్)

మంథనిరూరల్, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఖాన్‌సాయి పేటవద్ద గోదావరి నదిలో మునిగి సోమవారం యువకుడు మృతిచెందాడు. కిషన్ అనే రైతుకు గోదావరి ఒడ్డున పొలం ఉంది. గోదావరి వరదల కారణంగా పంటలసాగుకోసం నదిలో మోటారు అమర్చుకోగా దానిని తీయడానికి రాజు, గామిడి సూర్య వెళ్లారు. మోటారు తీస్తున్న క్రమంలో సూరి(21) అనేయువకుడు నదిలో గల్లంతయ్యాడు. ఉదయం నుంచి సాయంత్రం వరకు గ్రామస్థులు గాలించారు. చివరికి మృతదేహాన్ని గుర్తించారు. మంథని ఫైర్, డిజాస్టర్ రెస్పాన్స్ సిబ్బంది ఫైర్‌ఆఫీసర్ శివశంకర వరప్రసాద్, ఫైర్ మెన్ శ్రావణ్‌కుమార్, ఆపరేటర్లు చందర్, నాగరాజు ఎల్మడుగు వద్దకు చేరుకొని రెస్క్యూ చేసి సూరి మృతదేహాన్ని నది నుంచి వెలికితీశారు.

వివాహిత ఆత్మహత్య

మల్యాల, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): అత్త, మామ, ఆడబిడ్డలతో పాటు మరోవ్యక్తి వేధింపులకు గురిచేయడంతో గుర్రం సుమలత(28) సోమవారం ఆత్మహత్య చేసుకుంది. ఎస్సై నరేశ్‌కుమార్ తెలిపినవివరాల ప్రకారం మెట్‌పల్లిమండలం వెల్లుల్ల గ్రామానికిచెందిన గుర్రం సుమలతకు మల్యాల మండలం రాజారం గ్రామానికిచెందిన గుర్రం నర్సయ్యతో 13సంవత్సరాల క్రితం వివాహంజరిగింది. నర్సయ్య నాలుగునెలల క్రితం ఉపాధికోసం దుబాయి వెళ్లగా సుమలత తనపిల్లలతోకలిసి అత్తగారింట్లో ఉంటోంది. సుమలత సోమవారం ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసు కుంది. మృతురాలితండ్రి బోదాసుగంగాధర్ ఫిర్యాదుమేరకు కేసునమోదుచేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

ఆటో బోల్తా... ఒకరికి తీవ్ర గాయాలు

యైటింక్లయిన్‌కాలనీ, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): కాలనీ చౌరస్తాలో సోమవారం రాత్రి ఆటోబోల్తా పడిన ప్రమాదంలో ఒకరు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికుల సమాచారం ప్రకారం.. ఆటో డ్రైవర్ గణేష్ ఆటోలో ప్రయాణికుడిని ఎక్కించుకుని చౌరస్తా దాటుతున్న సమయంలో సైకిల్ అడ్డువచ్చింది. గణేష్ సైకిల్‌ను తప్పించే క్రమం లో ఆటో సైకిల్‌ను, పక్కనే ఉన్న టీస్టాల్‌ను ఢీకొట్టాడు. ప్రమాదంలో ఆటోడ్రైవర్ గణేష్‌కు స్వల్ప గాయాలు కాగా ఆటోలో ఉన్న ప్రయాణికుడు స్వామి తీవ్రంగా గాయపడ్డాడు. గాయపడిన గణేష్‌ను 108లో స్థానికులు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు.

మధ్యాహ్న భోజనశాలలు
పూర్తయ్యేదెన్నడో..?

● నిధుల కొరతతో ముందుకు సాగని పనులు ● ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు

కథలాపూర్, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): కథలాపూర్ మండలంలోని పాఠశాలల్లో మధ్యాహ్న భోజన శాలల నిర్మాణం అర్ధాంతరంగా నిలిచిపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాల పథకం కింద ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనశాలలు నిర్మించాలని నిర్ణయించింది. ఒక్కో భవనానికి రూ.14.5 లక్షల ఉపాధిహామీ నిధులు కేటాయించారు. కథలాపూర్ మండలంలోని సిరికొండ, గంభీర్‌పూర్, కథలాపూర్, బొమ్మెన గ్రామాలకు నిధులు మంజూరు చేయగా స్థానిక పాఠశాల కమిటీ చైర్మన్లు భవన నిర్మాణ పనులుకు శ్రీకారం చుట్టారు. కానీ సిరికొండ, గంభీర్‌పూర్, కథలాపూర్ గ్రామాల్లో భవన నిర్మాణ పనులు పిల్లర్ల దశకు చేరుకోగా బిల్లులు రాకపోవడంతో అర్ధాం తరంగా పనులు నిలిచి పోయాయి. ఒక్కో కాంట్రాక్టర్ సుమారు రూ.6 లక్షల మేర పనులు చేయగా అదే సమయంలో ప్రభుత్వం మారడంతో బిల్లులు విడుదల కాలేదు.


సిరికొండలో పిల్లర్లకే పరిమితమైన భోజనశాల నిర్మాణం

నిర్మాణం కోసం తెచ్చుకున్న స్టీల్, సిమెంట్ వానలకు తడిచి పోయి మరింత నష్టం వాటిల్లిందని కాంట్రాక్టర్లు వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు స్పందించి పాఠశాలల్లో మధ్యాహ్న భోజనశాలలు నిర్మించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.


గంభీర్‌పూర్‌లో పిల్లర్లకే పరిమితమైన నిర్మాణం

నిధులు విడుదల చేయాలి
దొప్పల జలందర్,
ఎస్ఎంసీ మాజీ చైర్మన్, సిరికొండ



పాఠశాలల్లో మధ్యాహ్న భోజనశాలల నిర్మాణానికి నిధులు విడుదల కాక పనులను అర్ధాంతరంగా నిలిపివేయాల్సి వచ్చింది. విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం నిధులు కేటాయించి పనులను వెంటనే పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలి.

జమ్మికుంటలో జోరుగా
గుట్కా దందా..

జమ్మికుంట రూరల్, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): జమ్మికుంటలో గుట్కావ్యాపారం జోరుగా సాగుతోంది. అధికారులు తనిఖీలు నిర్వహిస్తున్నప్పటికీ.. ఈ వ్యాపారానికి అడ్డూ అదుపు లేకుండాపోయింది. మండలవ్యాప్తంగా కొంతమంది దళారులు డీలర్ల అవతారం ఎత్తి గుట్కాను పక్కరాష్ట్రాల నుంచి దిగుమతి చేసుకుంటున్నట్లు తెలుస్తున్నది. రాత్రి, తెల్లవారుజామున ప్రత్యేక వాహనాల్లో గుట్కా, అంబార్ ప్యాకెట్లు వస్తున్నాయి. చాలామంది గుట్కా, అంబార్, పాన్‌మసాలకు అలువాటు పడటంతో ఈ దందా జోరుగా సాగుతోంది. ప్రధానంగా యువత వీటి బారిన పడుతూ బంగారు భవిష్యత్తు నాశనం చేసుకుంటున్నారు.

● **తక్కువ పెట్టుబడి.. ఎక్కువ లాభం..**

తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు వస్తుండటంతో పలువురు ఈ వ్యాపారంపై ఎక్కువగా దృష్టి సారిస్తున్నట్లు తెలుస్తున్నది. దుకాణదారుల అవసరాలను బట్టి డీలర్లు సరఫరా చేస్తుంటారు. రూ.10 విక్రయించాల్సిన అంబర్ ప్యాకెట్‌ను రూ.30వరకు విక్రయిస్తున్నారు. కొంతమంది వారి దుకాణాల వరకు చాటుమాటున విక్రయిస్తుంటే, మరి కొంతమంది పెద్దఎత్తున దిగుమతి చేసుకొని చిన్నచిన్న దుకాణాలకు సరఫరా చేస్తూ లక్షల్లో లాభాలు ఆర్జిస్తున్నా రు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి నిషేదిత గుట్కా, అంబార్ ప్యాకెట్ల విక్రయదారులపై చర్యలు తీసు కుంటారో లేదో చూడాలి.

అప్పుల భారంతో వ్యాపారి ఆత్మహత్య

● వడ్డీ వ్యాపారులు వేధిస్తున్నట్లు సూసైడ్ నోట్


శేఖర్(ఫైల్)

సిరిసిల్ల క్రైం, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి) సిరిసిల్ల పట్టణంలోని శాంతినగర్ 1వ బైపాస్ రోడ్డు సమీపంలో గల శ్రీలక్ష్మి గణేష్ కళా ఆర్ట్స్ కేంద్రంలో విక్కృతి శేఖర్(50) అనేవ్యాపారి ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఆత్మహత్యకు ముందు జిల్లా కలెక్టర్, ఎస్పీలకు రాసిన నాలుగుపేజీల సూసైడ్ లేఖ లభ్యమైంది. సిరిసిల్ల పట్టణంలోని అనంత నగర్‌కు చెందిన శేఖర్ కొంతకాలంగా 1వ బైపాస్ రోడ్డులో శ్రీలక్ష్మి గణేష్ కళాఆర్ట్స్ పేరిట వినాయక విగ్రహాలు తయారుచేసి విక్రయిస్తున్నాడు. సూసైడ్‌కు ముందు తను రాసిన లేఖలో జిల్లా కలెక్టర్, ఎస్పీలకు పేర్కొన్న వివరాల ప్రకారం.. శేఖర్‌కు వినాయక విగ్రహాల తయారీ, విక్రయ వ్యాపారంలో రూ. 1.80కోట్ల నష్టం వాటిల్లింది. 15మంది వడ్డీ వ్యాపారుల వద్ద దాదాపు రూ.1.32కోట్ల అప్పు చేశాడు. అయితే వడ్డీవ్యాపారులకు ఇప్పటికే రూ.1.29కోట్లు చెల్లించాడు. అప్పు ఇచ్చిన వారిలో బాలసాని అంజయ్య అనేవ్యక్తి శేఖర్‌ను, అతని భార్యను, పిల్లలను బెదిరింపులకు గురిచేశాడు. దీంతో తీవ్ర ఒత్తిడితోనే ఆత్మహత్యకు పాల్పడుతున్నానని పేర్కొన్నాడు. అంజయ్య శాంతినగర్‌లో ఉన్న తన ఫ్లాట్ లాక్కోవాలని చూస్తున్నాడని. ఇప్పటికే అతనికి రూ.38లక్షల అప్పునకు రూ.45 లక్షలు చెల్లించానని పేర్కొన్నాడు. అయినప్పటికీ అనేక ఇబ్బందులు పెట్టాడని, వేధింపులు భరించలేక పోయానని పేర్కొన్నాడు. మరో వడ్డీ వ్యాపారీ బాలసాని ముత్తయ్య తన ఇల్లు ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నాడని పేర్కొన్నాడు. గ్రూప్ నంబర్5లో మెంబర్‌షిప్ ఉందని చిన్న కొడుకుకు ఇవ్వాలని ఎక్సైజ్ సూపరిండెంట్‌ను కోరాడు. షెడ్ కిరాయి ఇంకా ఉంది. రూ.16లక్షలు కొందరికి చెల్లించమని తన బావమరిది సాంబయ్యకు రాశాడు. నేను చాలామందికి అప్పు ఉన్నాను. ఆస్తిఅంతా నా పిల్లలకు ఇవ్వాలని.. ఇదే నా మరణ వాంగ్మూలమని.. నన్ను క్షమించండంటూ రాశాడు. మృతుడికి భార్య వసుంధర, కుమారులు అఖిల్, మణిదీప్ ఉన్నారు. సంఘటనా స్థలాన్ని సీఐ కృష్ణ పరిశీలించారు. సూసైడ్‌నోట్‌ను స్వాధీనం చేసుకున్నారు. వడ్డీ వ్యాపారి చంపుతానని బెదిరించడం వల్లనే శేఖర్ ఆత్మహత్యకు పాల్పడ్డాడని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు సిరిసిల్ల టౌన్ సీఐ కృష్ణ తెలిపారు.

రోడ్డుపైకి ప్రమాదకరంగా చెట్ల కొమ్మలు

● ఇబ్బందులు పడుతున్న వాహనదారులు

మానకొండూర్, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): మానకొండూర్-జమ్మికుంట ప్రధాన రహదారిపై మానకొండూర్ శివారులో రోడ్డు పక్కన ఉన్న చెట్లకొమ్మలు వ్యాపించి ప్రయాణికులకు రోడ్డు కనిపించడం లేదు. గ్రామ శివారులోనే ఓ వ్యవసాయబావి ఉంది. ఆ బావి చుట్టూ వివిధ రకాల చెట్లు ఉన్నాయి. ఆ చెట్లు బావి కనిపించకుండా చేయడమే కాకుండా రోడ్డు మధ్య వరకు కొమ్మలు వచ్చి రాకపోకలకు ఇబ్బందులు కల్గిస్తున్నాయి. దీంతో ప్రయాణికులు ప్రమాదం అంచున ప్రయాణిస్తున్నారు. రోడ్డు నిర్మాణం చేపట్టిన కాంట్రాక్టర్ చెట్లను తొలగించలేదు. కనీసం ప్రమాద సూచిక ఏర్పాటు చేయలేదు. రాత్రి వేళల్లో ప్రయాణించే వాహనదారులు రోడ్డుపై ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని ప్రయాణిస్తున్నారు. ఆర్‌అండ్‌బీ అధికారులు స్పందించి రోడ్డుపైకి వచ్చిన చెట్ల కొమ్మలను తొలగించి ప్రమాదసూచికలు ఏర్పాటు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.


మానకొండూర్‌లో సగం రోడ్డుపైకి వచ్చిన చెట్ల కొమ్మలు

చోరీపై పోలీసుల విచారణ

పాలకుర్తి, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): మండలం పరిధిలోని గుడిపెల్లి గ్రామ పంచాయతీకిచెందిన చెత్తసేకరణ వాహనానికి సంబంధించిన బ్యాటరీ, టైరుచోరీపై సోమవారం పోలీసులు విచారణ చేపట్టారు. ఈనెల10న గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద నిలిపి ఉన్న ట్రాలీఆటో బ్యాటరీ, టైరు చోరీకి గురైందని పంచాయతీ కార్యదర్శి సంతోష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

చిగురుమామిడి ఎంపీడీవో సస్పెన్షన్

చిగురుమామిడి, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): మండల పరిషత్ అభివృద్ధి అధికారి బాస మధుసుదన్‌ను క్రమశిక్షణ చర్యలో భాగంగా సస్పెన్షన్ చేసినట్లు, జిల్లా కలెక్టరు నుంచి ఆదేశాలు జారీ అయినట్లు తెలిసింది. ఇటీవల నిర్వహించిన స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లలో మండలంలో రేకొండ గ్రామంలోని 14వ వార్డులో, చిగురుమామిడి 3వవార్డులో రిజర్వేషన్ విషయంలో ఆన్‌లైన్‌లో తప్పు చేసినట్లు బయటపడడంతో జిల్లా కలెక్టరు ఆయనను సస్పెన్షన్ చేసినట్లు తెలిసింది. ఆయన స్థానంలో ఎంపీడీవోగా ప్రస్తుతం ఇంకా ఎవ్వరికీ బాధ్యతలుఇవ్వలేదని సమాచారం.

ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

మంథని, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గోపాల్‌పూర్ శివారులోని మానేరునది నుంచి ఇసుక అక్రమరవాణా చేస్తున్న నాలుగు ట్రాక్టర్లను పట్టుకున్నట్లు ఎస్ఐరమేష్ సోమవారం తెలిపారు. వేల్పులఅశోక్, అక్కపాక శశికుమార్, రాచర్ల నాగరాజు, పర్ష ఒదెలు, పొన్నాల సురేష్, కటకం సదయ్యపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ట్రాక్టర్లనుస్టేషన్‌కు తరలించారు. అనుమతి లేకుండా ఇసుక అక్రమరవాణా చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు.

కరీంనగర్ క్రైం: అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తున్న మూడుట్రాక్టర్లను సోమవారం పట్టుకున్నట్లు కరీంనగర్ రూరల్‌సీఐ నిరంజన్‌రెడ్డి తెలిపారు. చేగుర్తి, శ్రీనివాసనగర్, దుర్శేడ్ గ్రామాలకు చెందిన ట్రాక్టర్‌డ్రైవర్లపై కేసులు నమోదు చేశామని పేర్కొన్నారు.

నాటుసారా పట్టివేత

వీర్నపల్లి(ఎల్లారెడ్డిపేట), అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): వీర్నపల్లి మండలం వన్‌పల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని శంకర్ నాయక్‌తండాల్లో ఎస్ఐ లక్ష్మణ్ ఆధ్వర్యంలోని పోలీసులు సోమవారం తనిఖీలు నిర్వహించారు. ఇంట్లో నిల్వచేసిన 8లీటర్ల సారా, 100లీటర్లపానకం, ముడిపదార్థాలను స్వాధీనపర్చుకున్నారు. తయారీదారులు కేలోతు రమేశ్, కేలోతు శంకర్, భూక్య భూలీలపై కేసు నమోదు చేశామని ఎస్ఐ లక్ష్మణ్ పేర్కొన్నారు. సారాతయారీ, అమ్మితే కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు.


స్వాధీనపర్చుకున్న సారా, ముడి పదార్థాలతో ఎస్ఐ లక్ష్మణ్

ధరూర్‌లో నాలుగు ఇళ్లలో చోరీ

● 8 తులాల బంగారం, ద్విచక్రవాహనం ఎత్తుకెళ్లిన దొంగలు


బాధితుల నుంచి వివరాలు సేకరిస్తున్న సీఐ సుధాకర్

జగిత్యాలరూరల్, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): జగిత్యాల మండలం ధరూర్ గ్రామంలో ఆదివారం అర్ధరాత్రి తాళాలు వేసి ఉన్న నాలుగు ఇళ్లలో దొంగలు చోరీకి పాల్పడి 8తులాల బంగారం, 45తులాల వెండితో పాటు రూ.2.20లక్షల నగదు, ఒక ద్విచక్ర వాహనాన్ని ఎత్తుకెళ్లారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. ధరూర్ గ్రామంలో ఆదివారం రాత్రి ఓ పెళ్లి భారత్ కొన సాగుతుండగా ఇదే అదునుగా భావించిన గుర్తుతెలియని దొంగలు తాళం వేసిన ఇళ్లను టార్గెట్ చేశారు. ధరూర్ గ్రామానికి చెందిన మంథని కవిత, షేక్ షబానా, ద్యాగల నరేష్, శ్రీనివాస్ ఇళ్ల తాళాలు పగులకొట్టి అందినకాడికి దోచుకెళ్లారు. బాధితులు జగిత్యాల రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. జగిత్యాలరూరల్ సీఐ సుధాకర్ ఉదయం సంఘటన స్థలాన్ని పరిశీలించారు.

ఆగి ఉన్న కారును ఢీకొట్టిన మరో కారు


ఆగిఉన్న కారును ఢీకొన్న మరో కారు

తిమ్మాపూర్, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): మండలంలోని సుభాష్‌నగర్ స్టేజివద్ద సోమవారం రాత్రి రాజీవ్‌రహదారి పక్కన ఆగిఉన్న కారును వెనుకల నుంచి వచ్చిన మరోకారు ఢీకొంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. సుభాష్‌నగర్ స్టేజి వద్ద ఆగిఉన్న ఓ కారును వెనుకల నుంచి మరోకారు అతివేగంగా వచ్చిఢీకొంది. ఈప్రమాదంలో ఆగిఉన్న కారులోని భార్య, భర్తలతో పాటు బాలుడికి గాయాలైనట్లు సమాచారం. గమనించిన స్థానికులు వెంటనే వేరేకారులో క్షతగాత్రులను చికిత్స నిమిత్తం కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

ఎల్లారెడ్డిపేట, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కోరుట్లపేట గ్రామశివారులో సోమవారం రోడ్డుప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో గంభీరావుపేట మండలం నాగంపేటకు చెందిన శ్రీనివాస్, నర్సయ్య గాయపడ్డారు. క్షతగాత్రులను మండలకేంద్రంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. రాచర్లగొల్లపల్లి నుంచి నాగంపేటకు చెందిన శ్రీనివాస్, నర్సయ్య బైక్‌పై స్వగ్రామానికి వెళుతున్నక్రమంలో ఓకారు ఢీకొట్టింది.

ద్విచక్రవాహనంపై ఉన్న శ్రీనివాస్, నర్సయ్య గాయాలపాలయ్యారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు.

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురు మృతి

ఉమ్మడికరీంనగర్ జిల్లాలో జరిగిన మూడు వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురు మృతిచెందారు. వివరాల్లోకి వెళితే..

గుర్తుతెలియని వాహనం ఢీకొని..


వినోద్(ఫైల్)

కోరుట్ల రూరల్, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): కోరుట్ల మండలం వేంకటాపూర్ గ్రామశివారులో జరిగిన రోడ్డుప్రమా దంలో కోరుట్ల పట్టణానికిచెందిన వినోద్(29) అనే యువకుడు మృతిచెందినట్లు పోలీసులు, గ్రామస్థులు తెలిపారు.కోరుట్ల పట్టణంలోని ఐబీ రోడ్డుకు చెందిన వినోద్ ఎలక్ట్రీషియన్. సోమవారం కోరుట్ల మండలం మోహన్‌రావుపేటకు వెళ్లి కోరుట్లకు తిరిగివస్తున్న సమయంలో వెంటకటాపూర్ శివారులో గుర్తుతెలియని వాహనం ఢీకొనిసంఘటన స్థలంలోనే వినోద్ మృతిచెందాడు. వినోద్‌కు భార్య చందనతోపాటు ఎనిమిది నెలల కుమారుడు ఉన్నాడు.

ఆర్నకొండలో..

చొప్పదండి, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఆర్నకొండ గ్రామంలో ఆదివారం రాత్రి జరిగిన రోడ్డుప్రమాదంలో యువకుడు మరణించాడని ఎస్ నరేష్‌రెడ్డి తెలిపారు. ఆయన కథనం మేరకు.. సుల్తానాబాద్ మండలం పూసాలకుచెందిన మెరుగు సాయికిరణ్(20) తన మిత్రుడు జడల మహేశ్‌తో కలిసి బైక్‌పై ఆర్నకొండకు వచ్చాడు. తిరుగు ప్రయాణంలో రాయపట్నం రహదారిపై కరీంనగర్ నుంచి లక్షెట్టిపేట వెళుతున్న పాలవ్యాన్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో సాయికిరణ్ అక్కడికక్కడే మరణించగా బైక్‌పైవెనకాల కూర్చున్న మహేశ్‌కు గాయాలయ్యాయి. మృతుడు సాయికిరణ్ తండ్రి మెరుగు శంకరయ్య ఫిర్యాదు మేరకు డీసీఎంవ్యాన్ డ్రైవర్ ముదేళ్లరాజుపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

రెండు బైక్‌లు ఢీకొని..


సమ్మయ్య(ఫైల్)

హుజూరాబాద్‌రూరల్, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వెంకట్రావ్‌పల్లె గ్రామంలో సోమవారం రాత్రి రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఈప్రమాదంలో ఒకరు మృతిచెందగా, మరొకరికి స్వల్పగాయాలయ్యాయి. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. పోతిరెడ్డి పేట గ్రామానికి చెందిన చింత సమ్మయ్య(46) వృత్తిరీత్యా గీత కార్మికుడు. సోమవారం రాత్రి సమ్మయ్య తన ద్విచక్రవాహనంపై ఇంటికి వెళ్తున్న క్రమంలో వేగంగా వచ్చిన మరో బైక్ ఢీకొట్టింది. ఈ ఘటనలో సమ్మయ్య తలకు తీవ్రగాయాలై మృతిచెందాడు. సమ్మయ్య వాహనాన్ని ఢీకొట్టిన వాహనదారుడు మెట్‌పల్లి క్వారీనుంచి వస్తున్న నీరాల రాకేష్‌గా గుర్తించారు. ఈ ఘటనలో రాకేష్‌కు స్వల్ప గాయాలయ్యాయి. మృతుడికి భార్య, ముగ్గురు కుమారులు ఉన్నారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నారు.


సంచిని అప్పగిస్తున్న ఎస్సై

నిజాయితీ చాటుకున్న ఆటో డ్రైవర్

పెద్దపల్లిటౌన్, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): రంగంపల్లికి చెందిన పర్లేళ్ల లక్ష్మి సోమవారం రంగంపల్లి నుంచి జెండా చౌరస్తాకు వెళ్లేందుకు ఆటో ఎక్కింది. అయితే జెండా చౌరస్తా రాగానే వెంటతెచ్చుకున్న సంచిని ఆటోలోనే వదిలేసి దిగిపోయింది. ఆటోడ్రైవర్ కుంభాల ప్రభుదేవా గుర్తించి సంచిని పోలీస్‌స్టేషన్‌లో ఎస్సైకి అప్పగించాడు. పోలీసులు ఆమె ఆచూకీ గుర్తించి అందజేశారు. అందులో 17వేల రూపాయలు ఉన్నాయని, నిజాయితీని చాటుకున్న ఆటోడ్రైవర్‌ప్రభుదేవాను ఎస్సైలక్ష్మణ్‌రావు అభినందించారు.

నిరుపయోగంగా వారసంత సముదాయం

● గ్రామీణుల సౌకర్యార్థం నిర్మాణం
● ప్రారంభించినా వినియోగంలోకి రాని వైనం

కరీంనగర్ రూరల్, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): గ్రామీణుల సౌకర్యార్థం లక్షలు వెచ్చించి నిర్మించిన వారసంత సముదాయం నిరుపయోగంగా మారింది. గత ప్రభుత్వంలో వారసంత సముదాయాల నిర్మాణాలు చేపట్టారు. ఇందుకోసం ఉపాధి హామీనిధులతో పాటు గ్రామ పంచాయతీ నిధులను మంజూరు చేశారు. కరీంనగర్ రూరల్ మండలం మొగ్దుంపూర్‌లో గ్రామ సంత సముదాయం నిర్మించారు. ఇందుకోసం ఉపాధిహామీ నిధులు రూ.9లక్షలు, గ్రామపంచాయతీ నిధులు రూ.3.25లక్షలు వెచ్చించారు. ఆరుగ్రామాలకు అందుబాటులో ఈ సంత ఉపయోగపడుతుందని భావించారు. కరీంనగర్ మండలంలోని మందులపల్లి, చెర్లబూత్కూర్, అటు సుల్తానాబాద్ మండలం గొల్లపల్లి, సాంబయ్యపల్లి, నారాయణరావుపల్లి, దుబ్బపల్లి గ్రామాలకు సమీపంలో సముదాయం నిర్మించగా అప్పటి మంత్రి, ప్రస్తుతఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఆగస్టు 2022లో ప్రారంభించారు. ఇప్పటికీ గ్రామస్థులకు అందుబాటులోకి తేలేక పోయారు. మరోవైపు ఉపయోగంలో లేకపోవడంతో అసాంఘిక కార్యాకలాపాలకు అడ్డాగా మారింది. అన్ని హంగులతో నిర్మించిన గ్రామసంత మార్కెట్ ఉపయోగంలోకి తీసుకురవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



మూడు సంవత్సరాల క్రితం ప్రారంభించిన శిలాఫలకం


మొగ్దుంపూర్‌లో వృథాగా మారిన వారసంత సముదాయం

సూక్ష్మ చిత్రకళాకారుడికి క్రెడెన్స్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్



సర్టిఫికెట్లతో కళాకారుడు రజనీకాంత్

ఓదెల, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మడకకు చెందిన సూక్ష్మ చిత్రకళ ఉపాధ్యాయుడు, ఆడెపు రజనీకాంత్‌కు క్రెడెన్స్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో చోటు దక్కింది. స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పెన్సిల్ గ్రాఫైట్ పై 0.4 మిల్లీమీటర్ల ఎత్తు 0.2 మిల్లీమీటర్ల వెడల్పు ఉన్న ప్రపంచంలోని అతి చిన్న జాతీయ పతాకాన్ని సుమారు గంటపాటు శ్రమించి తయారు చేసినందుకుగాను, ముంబైలోని ప్రధాన కార్యాలయం క్రెడెన్స్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ ప్రతినిధులు వికాస్ బొండవే, పునీత్ మాదన్‌లు రజనీకాంత్‌కు ఈమెయిల్ ద్వారా సమాచారం అందించారు. సూక్ష్మ కళ నైపుణ్యంలో తెలంగాణ బుక్ ఆఫ్ రికార్డు, తెలుగు బుక్ ఆఫ్ రికార్డులతో పాటు అంతర్జాతీయ, జాతీయ అవార్డులను రజనీకాంత్ అందుకున్నారు.

తుంగూర్‌లో కొండచిలువ

పట్టుకొని అడవిలో వదిలేసిన యువకులు

బీర్‌పూర్, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): బీర్‌పూర్ మండలం తుంగూర్ గ్రామంలోని ఓ ఇంట్లోకి ఆదివారం రాత్రి కొండచిలువ ప్రవేశించింది. గ్రామంలోని కొల్వాయికి వెళ్లే ప్రధాన రోడ్డుకు అనుకొని ఉన్న ఇంటిలోకి కొండచిలువ ప్రవేశించడంతో కాలనీ వాసులు ఆందోళన చెందారు. అక్కడే ఉన్న కొందరు యువకులు వచ్చి కొండచిలువను పట్టుకొని అటవీ ప్రాంతంలో వదిలి వేయడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.

శ్రీరాంసాగర్ నుంచి 25 వేల క్యూసెక్కుల నీటి విడుదల

జగిత్యాల, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నుంచి గోదావరికి సోమవారం 25 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు నీటి నిల్వ సామర్థ్యం 80.5 టీఎంసీలకు గాను 80.053 టీఎంసీల నీరు నిల్వ ఉంది. కాకతీయ కాలువకు 5,000, సరస్వతీ కాలువకు 650 క్యూసెక్కులు, లక్ష్మీ కాలువకు 200 క్యూసెక్కులు విడుదల అవుతోంది.

తాటిచెట్టుపై పిడుగు

రాయికల్, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): రాయికల్ పట్టణంలో సోమవారం సాయంత్రం ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. రామాజీపేట రోడ్డులోని కల్లు మండపం సమీపంలో ఉన్న తాటి చెట్టుపై పిడుగు పడటంతో మంటలు వ్యాపించాయి. వర్షానికి రోడ్లన్నీ జలమయం కావడంతో వ్యాపారులు, ఉద్యోగుల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

అందమైన అక్షరం



విద్యార్థులకు శిక్షణ ఇస్తున్న అక్షర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు మేరాజ్‌అహ్మద్

చేతి రాత మార్చేందుకు ప్రత్యేక శిక్షణ

దక్షిణాది రాష్ట్రాలకు విస్తరించిన అక్షర్ సంస్థ

ఆసక్తి చూపుతున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

కోల్‌సిటీటౌన్, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): తమ చేతిరాత బాగా లేదని బాధపడాల్సిన అవసరం లేదు... మారాలన్న...మార్చుకోవాలన్న సంకల్పం ఉంటే చాలు సాధన చేయించేందుకు తాను ఉన్నానంటూ 'అక్షర్'. చేతి రాత మార్పుతో ఆలోచనలో కూడా మార్పు వస్తుంది... సమాజంలో ఉన్నత వ్యక్తిగా గుర్తింపునిస్తుంది. అన్న నానుడి అక్షర సత్యమవుతున్నది...!

అందమైన దస్తూరి(చేతి రాత) కోసం గోదావరిఖనికి చెందిన అక్షర హ్యాండ్ రైటింగ్, పాజిటివ్ మోటివేషన్ అకాడమి కృషిచేస్తున్నది. మేరాజ్ అహ్మద్ అనే ఉపాధ్యాయుడు 2011లో అక్షర హ్యాండ్ రైటింగ్, పాజిటివ్ మోటివేషన్ అకాడమిని నెలకొల్పాడు. అలా మూడేళ్లగా ఈ ప్రాంతంలో శిక్షణ ఇస్తున్నాడు. జూలై నుంచి ఏప్రిల్ మాసాలలో పాఠశాలల్లో ఆరు రోజులు, 11 రోజులు, 42 రోజులు శిక్షణ ఇస్తూ ఎంతో మంది చేతి రాతలను మార్చి అందరి ప్రశంసలు అందుకుంటున్నారు. ఇక వేసవికాలంలో కూడా శిక్షణ శిబిరం ఏర్పాటు చేసి దస్తూరిపై ప్రత్యేక శిక్షణ ఇస్తు న్నారు. ఇప్పటి వరకు సుమారు 6 లక్షలకు పైగా మందికి చేతిరాతపై శిక్షణ ఇచ్చామని మేరాజ్ అహ్మద్ చెబుతున్నారు.

దక్షిణాది రాష్ట్రాలకు విస్తరించిన అక్షర్...

గోదావరిఖని ప్రాంతంలో దశాబ్దాన్నర క్రితం నెలకొల్పిన అక్షర్ యజ్ఞం ఇంతింతై వటుడింతై అన్నట్టుగా కొనసాగుతున్నది.. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు విస్తరిస్తూ ఎంతో మంది విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు, ప్రత్యేక అధికారుల దస్తూరి మార్చేసింది. తెలంగాణతో పాటు ఈ దస్తూరి యజ్ఞం దక్షిణాది రాష్ట్రాలకు విస్తరిస్తున్నది. ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలకు ఎంతో మంది విద్యార్థుల దస్తూరి మార్చే లక్ష్యంగా ముందుకు వెళతున్నది అక్షర్ ఫౌండేషన్ ఆ దిశగా పని చేస్తున్నది.

విద్యార్థులకే కాదు.. ఉపాధ్యాయులకు మారిన దస్తూరి...

నల్లబంగారు నేలలో పురుడు పోసుకున్న ఈ అక్షర్ ఫౌండేషన్ వందల మందితో మొదలైన ఈ అక్షర యజ్ఞం ఫౌండేషన్ వ్యవస్థాపకుడు మేరాజ్ అహ్మద్ స్థానిక విద్యాసంస్థల సహకారం తీసుకుంటూ ఏడాదికేడాది విద్యార్థుల దస్తూరిలో మార్పులు తీసుకువచ్చి ఎంతో మందికి దస్తూరి కాంపిటీషన్లలో ప్రతిభ చూపేలా కృషి చేశారు. అలా వందల విద్యార్థులతో మొదలై నేడు తెలంగాణ రాష్ట్రంతో పాటు ఆంధ్రప్రదేశ్ ఇతర రాష్ట్రాలతో సుమారు 5లక్షల మంది విద్యార్థులు, లక్ష మంది ఉపాధ్యాయులతో పాటు ఆన్‌లైన్‌లో సుమారు 10వేల మంది డిగ్రీ, పీజీ, విద్యార్థులతో పాటు ఐఏఎస్ కోచింగ్ అభ్యర్థులు శిక్షణ పొందారు. అలాగే అక్షర్ ఫౌండేషన్ యేటా 20వేల మంది విద్యార్థులు రాష్ట్ర చేతి రాత పోటీల్లో ప్రతిభ చూపారు. 2వేల మంది ఉపాధ్యాయులు రాష్ట్ర హ్యాండ్ రైటింగ్ కాంపిటిషన్‌లో పాల్గొని ప్రతిభ కనపర్చారు.



చేతిరాత కాంపిటీషన్స్‌లో బహుమతులు అందుకున్న విద్యార్థులు

హ్యాండ్ రైటింగ్‌కు పీరియడ్ కేటాయించాలి: మేరాజ్, అక్షర్ నిర్వాహకుడు



ఉపాధ్యాయుడిగా రెండు దశాబ్దాలుగా పనిచేశా. ఎంతోమంది విద్యార్థుల చేతిరాత బాగా లేకపోవడం దాని ప్రభావం మార్కులపై పడుతుంది. అందుకే నేను ప్రత్యేకంగా శిక్షణ పొంది అక్షర్ సంస్థను నెలకొల్పి చేతిరాత మార్పు కోసం శిక్షణ ఇవ్వడం ప్రారంభించాను. అలా మొదలైన ఈ అక్షర్ ప్రస్థానం 15 ఏళ్లకు చేరింది. అలాగే దక్షిణాది రాష్ట్రాలకు విస్తరిస్తున్నది.

ఎస్‌జీఎఫ్ జాతీయ స్థాయి పోటీల్లో సత్తా చాటాలి

● రాష్ట్రస్థాయి క్రీడాకారుల ఎంపికకు సింగరేణి సహకారం ● ఆర్జీ-1 జీఎం లలిత్‌కుమార్

కోల్‌సిటీటౌన్, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): ఎస్‌జీఎఫ్ జాతీయస్థాయి కరాటే పోటీల్లో ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన క్రీడాకారులు సత్తా చాటి పతకాలు సాధించాలని రామగుండం ఏరియా జనరల్ మేనేజర్ డి.లలిత్‌కుమార్ అన్నారు. సోమవారం సింగరేణి ఆర్‌సీ ఓఏ క్లబ్‌లో జరిగిన ఎస్‌జీఎఫ్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా టోర్నమెంట్ ఎంపిక పోటీల ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.

విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. కరాటే క్రీడతో దేహదారుఢ్యంతో పాటు ఆత్మ రక్షణకు ఉపయోగపడుతుందన్నారు. ప్రభుత్వం విద్యార్థుల క్రీడానైపుణ్యాన్ని పెంపొందించేందుకు యేటా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పేరుతో టోర్నమెంట్లు, సెలక్షన్స్ నిర్వహిస్తుందన్నారు. ఎస్‌జీఎఫ్‌కు సంబంధించిన రాష్ట్రస్థాయి పోటీలకు, ఎంపిక నిర్వహణకు సింగరేణి సంస్థ నుంచి సహకారాన్ని అందిస్తామని జీఎం లలిత్ కుమార్ చెప్పారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా టోర్న మెంట్‌లో పాల్గొని ప్రతిభ కనపర్చిన పెద్దపల్లి, కరీంనగర్, జగిత్యాల, సిరిసిల్ల జిల్లాల కు చెందిన అండర్ 14, అండర్ 17 విభాగాల్లో 44 మంది క్రీడాకారులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు.



జీఎం లలిత్‌కుమార్‌ను సన్మానిస్తున్న ఎస్‌జీఎఫ్ ప్రతినిధులు

అనంతరం జీఎం లలిత్ కుమార్‌ను పెద్దపల్లి జిల్లా కరాటే అసోసియేషన్ ప్రతినిధులు, ఎస్‌జీఎఫ్ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఎస్‌జీఎఫ్ కార్యదర్శి లక్ష్మణ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కొమురోజు శ్రీనివాస్, శోభ, ఫిజికల్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యదర్శి తగరపు శంకర్, జిల్లా కరాటే అసోసియేషన్ బాధ్యులు వడ్డేపల్లి సురేష్, కరాటే శ్రీనివాస్ రాజకుమార్, పసునూటి శంకర్, కొండ నాగరాజు, నవీన షైనీ, చందు, కూసం శ్రీనివాస్, సురభి వేణుగోపాల్, మన్నన్, లింగస్వామి, పవన్, శ్రీనివాస్, రమేష్, విజయ్‌కుమార్, జావిద్ పాల్గొన్నారు.

అంజన్న హుండీ ఆదాయం రూ.1.08కోట్లు



హుండీ ఆదాయాన్ని లెక్కిస్తున్న మహిళలు

మల్యాల, అక్టోబరు 13(ఆంధ్రజ్యోతి): కొండగట్టు ఆంజనేయ స్వామి దేవస్థానం హుండీల ద్వారా రూ. 1,08,72,591 ఆదాయం సమకూరినట్లు ఈవో శ్రీకాంత్ రావు తెలిపారు. 81 రోజులకు ఆలయంలోని 12 హుండీలను సోమవారం లెక్కించగా నగదుతో పాటు 55 విదేశీ కరెన్సీ లభించినట్లు ఈవో తెలిపారు. ఈ లెక్కింపులో లభించిన మిశ్రమ బంగారం, వెండిని సీల్ చేసి హుండీలలోనే వేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ ఏసీ సుప్రియ, జగిత్యాల డివిజన్ పరిశీలకులు రాజమొగిలి, స్థానాచార్యులు కపీందర్, ప్రధాన అర్చకులు రామకృష్ణ, రఘు, పర్యవేక్షకులు నీల చంద్రశేఖర్, దేశిని సునీల్, గుండి హరిహరనాథ్, అధికారులు, ఏఎస్సై రమణారెడ్డి పాల్గొన్నారు.

భక్తజన సంద్రంగా రాజన్న క్షేత్రం

రాజన్న దర్శనానికి 5 గంటల సమయం



భక్తులతో కిక్కిరిసిన రాజన్న ఆలయ ప్రాంగణం

వేములవాడ కల్చరల్, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి వారి ఆలయం సోమవారం భక్తజన సంద్రంగా మారింది. రాజన్న ఆలయంలో దర్శనాలు నిలిపివేస్తారనే ప్రచారం జోరుగా సాగడంతో భక్తులు భారీగా తరలివచ్చారు. క్యూలైన్‌లో భక్తులు సుమారుగా 5 గంటలు నిరీక్షించి రాజన్న కోడె మొక్కు చెల్లించుకుని స్వామి వారి దర్శనం చేసుకున్నారు. రద్దీ ఎక్కువగా ఉండటంతో రాజన్న ఆలయ ఈవో క్షేత్రస్థాయిలో భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకున్నారు. ఎప్పటికప్పుడు ఉద్యోగులను అప్రమత్తం చేస్తూ ఆలయంలోనే సాయంత్రం వరకు ఉన్నారు.

భక్తులతో సందడిగా మారిన భీమన్న ఆలయం

వేములవాడ భీమేశ్వర ఆలయంలో పనులు పూర్తి కావడంతో భక్తులతో సందడిగా కనిపించింది. రాజన్న ఆలయంలో రద్దీ ఎక్కువగా ఉండటంతో భక్తులు భీమన్నను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. సోమవారం భక్తుల రద్దీ దృష్ట్యా ఆలయంలో ప్రత్యేక ఏర్పాట్లను చేశారు.

ఇక రాజన్న దర్శనం ఎల్‌ఈడీ స్క్రీన్లలోనే

రాజన్న ఆలయ పరిసరాల్లోనే స్క్రీన్‌ల ద్వారా దర్శనం

వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి వారి దర్శనం ఇక నుంచి ఎల్‌ఈడీ స్క్రీన్‌లలోనే చేసుకునేలా సౌకర్యాన్ని కల్పిస్తున్నామని దేవాదాయశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నుంచి ఒక ప్రకటన సోమవారం రాత్రి విడుదలైంది. రాజన్న ఆలయ అభివృద్ధి ప్రణాళికలో భాగంగా అర్చకులు, వేదపండితుల విలువైన సూచనలు, భక్తుల మనోభావాలను దృష్టిలో పెట్టుకుని ఎల్‌ఈడీ స్క్రీన్‌లు, తాత్కాలిక ఏర్పాట్ల ద్వారా భక్తులకు దర్శన భాగ్యం కల్పించాలని నిర్ణయించినట్లు తెలిపారు. 2026వ సంవత్సరంలో సమ్మక్క, సారలమ్మ జాతరకు ముందు, జాతర తరువాత రాజన్న దర్శనం కల్పించేలా భక్తుల సౌలభ్యం కోసం ఏర్పాట్లు కొనసా గుతన్నాయని పేర్కొన్నారు.

ఎండోమెంట్ దృష్టికి తీసుకువెళ్లిన బండి సజయ్

రాజన్న ఆలయ పరిసరాల్లోనే ఎల్‌ఈడీ స్క్రీన్‌లు, తాత్కాలిక ఏర్పాట్లతో స్వామి వారి దర్శనం చేసుకునేలా రాష్ట్ర దేవాదాయశాఖ దృష్టికి తీసుకువెళ్లామని కేంద్రహోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. భక్తుల మనోభావాలని పరిగణలోకి తీసుకోవాలని, సాధు సంతుల సూచనలు మేడారం జాతర దృష్ట్యా పరిగణలోకి తీసుకోవాలని సూచించడంతో వివాదాలకు తావివ్వకుండా ఏకాభిప్రాయంతో రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని పేర్కొన్నారు.

అభివృద్ధి చేస్తూనే భక్తులకు దర్శనాలు కల్పించాలి

ఈవోకు వినతిపత్రం అందజేసిన బీజేపీ నేతలు

రాజన్న ఆలయంలో అభివృద్ధి పనులను కొనసాగిస్తూనే భక్తులకు దర్శనం కల్పించాలని ఈవో రమాదేవికి బీజేపీ జిల్లా అధ్యక్షుడు గోపి ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా గోపి మాట్లాడుతూ రాజన్న ఆలయ అభివృద్ధి పేరుతో భక్తులకు దర్శనాలు దూరం చేయద్దని అన్నారు. బీజేపీ ఆలయ అభివృద్ధికి వ్యతిరేకం కాదన్నారు. భక్తుల మనోభావాలు పరిగణలోకి తీసుకోవాలని అన్నారు. రాజన్న ఆలయం లోనే దర్శనాలు కల్పిస్తే మానసిక ప్రశాంతత ఏర్పడుతుందనే భావన ఉందని తెలిపారు. కార్యక్రమాల్లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎర్రం మహేష్, శ్రీధర్, నవీన్ యాదవ్, సంతోషబాబు, శేఖర్ ఉన్నారు.



ఆలయ ఈవోకు వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నేతలు

రాష్ట్రస్థాయి వాలీబాల్‌కు మోడల్ స్కూల్ విద్యార్థి



అనిల్‌ను అభినందిస్తున్న ప్రిన్సిపాల్, పీడీ

భగత్‌నగర్, అక్టోబరు 13(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు కొత్తపల్లి మండలం ఎలగందల్ మోడల్‌స్కూల్ విద్యార్థి ఎస్.అనిల్ ఎంపికయ్యాడు. కరీంనగర్ ఉమ్మడి జిల్లా స్థాయి వాలీబాల్ పోటీల్లో ప్రతిభ చాటాడు. అనిల్‌ను ప్రిన్సిపాల్ కొడిమ్యాల శ్రీనివాస్, పీడీ హరీష్ అభినందించారు.

రాష్ట్రస్థాయి సెపక్ తక్రాలో సత్తా చాటిన క్రీడాకారులు

కరీంనగర్ స్పోర్ట్స్, ఆంధ్రజ్యోతి 13: సెపక్ తక్రా 11వ రాష్ట్రస్థాయి పోటీల్లో ఉమ్మడి జిల్లా బాలబాలికలు సత్తా చాటారు. టీం విభాగంలో నాలుగు పతకాలు సాధించారు. ఈ నెల 10 నుంచి 12వరకు ఆసిఫాబాద్ జిల్లా గోలేటి టౌన్‌షిప్‌లో రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించారు. సబ్ జూనియర్ బాలికల విభాగంలో కరీంనగర్ క్రీడాకారిణులు రజత పతకాన్ని కైవసం చేసుకోగా సబ్ జూనియర్ బాలుర విభాగంలో, జూనియర్స్ బాలబాలికల విభాగంలో కాంస్య పతకాలు సొంతం చేసుకున్నట్లు కరీంనగర్ జిల్లా సెపక్ తక్రా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గన్ను విజయ భాస్కర్‌రెడ్డి తెలిపారు. పతకాలు సాధించిన జిల్లా జట్లకు కోచ్, మేనేజర్లుగా జి.కుమార్, శ్రీనివాస్, అజయ్, సుమన్, శ్రీకాంత్ వ్యవహరించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను జిల్లా సెపక్ తక్రా అసోసియేషన్ అధ్యక్షుడు కన్న కృష్ణ, జిల్లా క్రీడలు యువజన అధికారి శ్రీనివాస్, ఒలింపిక్ అసోసియేషన్ బాధ్యులు ఎన్.మహిపాల్, జి.జనార్ధన్‌రెడ్డి, టి.రమేష్‌రెడ్డి, ఎన్.సిద్ధారెడ్డి, ఎండీ కరీం అభినందించారు.

జాతీయ పోటీలకు ఎంపికైన శ్రీవర్ష

కరీంనగర్ రూరల్, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్ మండలం తీగలగుట్టపల్లిలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 9వ తరగతి విద్యార్థిని ఎస్.శ్రీవర్ష సెపక్ తక్రా జాతీయ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయిని కరుణ తెలిపారు. ఈ నెల10వ తేదీ నుంచి 12వ వరకు గోలేటి టౌన్ షిప్, ఆసిఫాబాద్ జిల్లాలో జూనియర్స్ రాష్ట్ర స్థాయి సెపక్ తక్రా చాంపియన్ షిప్‌లో సత్తాచాటినట్లు పేర్కొన్నారు. ఈనెల 27 నుంచి డిసెంబరు 1 వరకు పంజాబ్‌లో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనున్నట్లు తెలిపారు.



రాష్ట్రస్థాయి సెపక్‌తక్రా పోటీల్లో విజేతలుగా నిలిచిన ఉమ్మడి జిల్లా క్రీడాకారులు

శివారు కాలనీలు సమస్యలకు నిలయాలు



వరలక్ష్మీకాలనీలో సీసీ రోడ్డు లేక అధ్వానంగా మారిన రహదారి

● డ్రైనేజీ, సీసీ రోడ్లు లేక ప్రజల ఇబ్బందులు

● దోమలతో విజృంభిస్తున్న వైరల్ జ్వరాలు

● వేములవాడ మున్సిపల్ తీరుపై అసహనం

వేములవాడ టౌన్, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని శివారు కాలనీలపై మున్సిపల్ అధికారులకు పట్టింపులేకుండా పోతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వేములవాడ పట్టణంలోని కొనాయపల్లి రోడ్డు, మల్లారం రోడ్డు ప్రాంతాల్లో 15ఏళ్లుగా ఇళ్లు నిర్మించుకున్నా అభివృద్ధి పనులు జరగకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలు అధికారంలో ఉండి కనీసం డ్రైనేజీలు, సీసీ రోడ్డు కూడా నిర్మించ లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా అభివృద్ధి జరుగుతుందని ఆశించామంటున్నారు. వర్షాకాలంలో చిన్నపాటి వర్షం పడినా రోడ్లు చిద్రమైపోయి నడవలేని స్థితి నెలకొందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వేములవాడ పట్టణంలోని 28 వార్డులకు కౌన్సిలర్‌లు ఉన్న సమయంలో సమస్యలు ప్రజాప్రతినిధుల దృష్టికితీసుకువెళ్లామని ప్రస్తుతం తమ సమస్యను చెప్పుకోవడానికి కూడా ఎవరూ లేరని కాలనీ వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటి వరకు తమ కాలనీకి వార్డు ఆఫీసర్ ఎవరూ రాలేదని, ఇప్పటికైనా తమ సమస్యలు తెలుసుకుని పరిష్కరించాలని కాలనీ మహిళలు కోరుతున్నారు.

ఏళ్లు గడుస్తున్నా అభివృద్ధి జాడలేదు

వేములవాడ పట్టణం నుంచి కొనాయపల్లి రోడ్డుకు వెళ్లే మార్గంలోని వరలక్ష్మి కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. 15 యేళ్ల క్రితం ఇంటి నిర్మాణాలు జరిగినా తమ కాలనీలో ఇప్పటికీ అభివృద్ధి జరగలేదని చెబుతున్నారు. ఇంటి పన్ను కోసం మున్సిపల్ అధికారులు వచ్చి వసూలు చేసుకుని వెళతారని, సీసీ రోడ్డు, డ్రైనేజీ గురించి అడుగుతే తమ పరిధి కాదని చెబుతున్నారని కాలనీకి చెందిన మహిళలు వాపోతున్నారు. మల్లారం రోడ్డు నుంచి భీమేశ్వర గార్డెన్ వెళ్లే ద్వారకనగర్ చర్చి వెనుక రోడ్డు అధ్వానంగా మారిందని, వర్షాలకు రోడ్డు కోతకు గురి కావడంతో కనీసం అధికారులు కన్నెత్తి కూడా చూడ లేదని విమర్శలున్నాయి. మల్లారం రోడ్డులోని కట్టుకాలువ పక్కన గల కాలనీలో సైతం సీసీ రోడ్డు, డ్రైనేజీ లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



డ్రైనేజీ లేక రోడ్డుపై నిలిచిన మురుగునీరు

ఇంటికి వెళ్లాలంటే నరకయాతనే

రంజిత్‌కుమార్, వరలక్ష్మికాలనీ, వేములవాడ



మేము ఇళ్లు నిర్మాణం చేసుకుని సుమారు ఐయేళ్లు అవుతోంది. ఇప్పటి వరకు కాలనీలో ఎలాంటి అభివృద్ధి పనులు లేవు. వర్షకాలం వస్తే రోడ్డు నుంచి ఇంటికి వెళ్లాలంటే నరకయాతన పడుతున్నాం. నడుచుకుంటూ వెళ్లేందుకు కూడా వీలులేకుండా బురదమయంగా మారుతోంది. అప్పటికైనా ప్రభుత్వం దృష్టి సారించి డ్రైనేజీ, సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టాలి.

ప్రభుత్వానికి నివేదిక పంపించాం

అన్వేష్, మున్సిపల్ కమిషనర్, వేములవాడ

వేములవాడ మున్సిపల్ పరిధిలోని శివారు కాలనీలపై ప్రత్యేక దృష్టి సారించాం. శివారు కాలనీలో సీసీ రోడ్డు, డ్రైనేజీలు నిర్మాణం చేపడుతాం. ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు కాగానే అభివృద్ధి పనులు చేపడుతాం. వార్డుకు 10 లక్షల సీసీ రోడ్డు, డ్రైనేజీకి నివేదిక పంపించాం.

అనారోగ్యం బారిన పడుతున్నాం

సాయి, వరలక్ష్మికాలనీ , వేములవాడ



ఎన్నో ఏళ్లుగా కాలనీలో నివాసం ఉంటున్నాం. కాలనీలో కొనాయపల్లి వెళ్లే ప్రధాన రోడ్డు నుంచి వరలక్ష్మికాలనీకి వచ్చే రోడ్డుకు వందల ఇళ్లు ఉన్నాయి. అయినప్పటికీ సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మించకపోవడం ఇబ్బందికరంగా ఉంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి డ్రైనేజీ, సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టాలి.

● న్యూస్‌బాక్స్

ముగిసిన క్రీడలు

వీణవంక, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మాల్లారెడ్డిపల్లి గ్రామంలో భారత క్రీడా మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన బ్లాక్‌లెవల్ క్రీడలు ముగిసాయి. వాలీబాల్, కబడ్డీ, షాట్‌పుట్, చెస్ క్యారమ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విజేతలకు విజేతలకు జిల్లా యువఅధికారి వెంకటరాంబాబు బహుమతులు అందజేశారు. వాలీబాల్ ప్రథమ బహుమతి మాల్లారెడ్డిపల్లి, ద్వితీయ బహుమతి చెంజర్ల, కబడ్డీ ప్రథమ బహుమతి మ్రరిపల్లిగూడెం, ద్వితీయ బహుమతి మాల్లారెడ్డిపల్లి సాధించాయి. యూత్ అధ్యక్షులు కర్రె నాని, మాజీసర్పంచ్ మేకల ఎల్లారెడ్డి, దూలం సురేష్, శంకర్ శ్రీను తదితరులున్నారు.

టీసీపీసీ స్థలం కబ్జాకు గురికాకుండా కాపాడాలి

సుభాష్‌నగర్, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): వికలాంగుల టీసీపీసీ కోసం ప్రభుత్వం కేటాయించిన కబ్జాకు గురికాకుండా కాపాడాలని తెలంగాణ దివ్యాంగుల పట్ట భద్రుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మొగిలి లక్ష్మయ్య కోరారు. సోమవారం ప్రజావాణిలో కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. జిల్లా కేంద్రంలోని ఇన్‌కంట్యాక్స్ కార్యాలయం పక్కన ప్రభుత్వం టీసీపీసీ కోసం 20 గుంటల స్థలాన్ని కేటాయించిందని, ప్రభుత్వం వెంటనే స్పందించి నిర్మాణం పూర్తి చేయాలని కోరారు.

పెరటితోటలు పెంచాలి

సైదాపూర్, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): అంగన్‌వాడీ కేంద్రాలు, ఇళ్లలో కిచెన్ గార్డెన్లు, పెరటితోటలు పెంచాలని అంగన్‌ సూపర్‌వైజర్ స్వరూప అన్నారు. సోమవారం ఆమె ఆధ్వర్యంలో మండలంలోని వెన్కేపల్లి రెండు, మూడు అంగన్‌వాడీకేంద్రాల్లో పోషణ మాసోత్సవాల్లో భాగంగా చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు వ్యక్తిగత శుభ్రత పాటించాలన్నారు.

నిరుపేద కుటుంబానికి ప్రణవ్ ఆర్థిక సహాయం

హుజూరాబాద్, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని 19వ వార్డుకు చెందిన అమీరన్ మనవ రాలు వివాహానికి నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి వొడితెల ప్రణవ్ సోమవారం ఆర్థిక సహాయం అందించారు. పార్టీ పట్టణాధ్యక్షుడు తిరుపతి, బాబు, సునీత, రాజ్ కుమార్, నరేష్, ఇమ్రాన్ పాల్గొన్నారు.

వైద్యానికి ఆర్థిక సహాయం

శంకరపట్నం, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కల్వలకు చెందిన సంగి సందీప్ కుమార్తె శ్రద్ధ వైద్య ఖర్చులకు యూఫ్ టీవీ సీఈవో పాడి ఉదయా నందన్‌రెడ్డి రూ.20వేలు అందజేశారు. కుటుంబ సభ్యులు, గ్రామస్థులు ఉదయా నందన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. మాజీ జడ్పీటీసీ ప్రభాకర్, నారాయణ, అమృత ప్రభాకర్, చిట్టి,రాజు, శ్రీధర్ పాల్గొన్నారు.

అడవిని తలపిస్తున్న రహదారులు

- వాహనదారులు, స్థానికుల ఇబ్బందులు
- నగరంలో విలీనమైనా అభివృద్ధికి దూరంగా రేకుర్తి



విజయదుర్గ కాలనీలో రోడ్డుకిరువైపుల ముళ్లపొదలు

భగత్‌నగర్, అక్టోబరు 13(ఆంధ్రజ్యోతి): కరీంనగర్ నగర పాలక సంస్థలో విలీన గ్రామాలు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయి. రేకుర్తి గ్రామం నగర పాలక సంస్థలో 2019లో విలీనమైంది. అప్పటి నుంచి రోడ్లు, డ్రెయినేజీ వ్యవస్థలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రధానంగా రోడ్లకు ఇరువైపుల చెట్లపొదలు అడవిని తలపిస్తున్నాయి. రేకుర్తిలోని విజయదుర్గ కాలనీ రోడ్ నంబరు 2 నుంచి వీపార్కు వరకు, జగిత్యాల మెయిన్ రోడ్డుకు వెళ్లే దారిలో ముళ్ల చెట్లు ఏపుగా పెరిగి వాహనదారులకు ఇబ్బందులను కలిగిస్తున్నాయి. రేకుర్తి 17వ డివిజన్ విజయదుర్గ కాలనీలో ఏ రోడ్డు కూడా అభివృద్ధికి నోచుకోలేదు. నగర పాలక సంస్థకు పన్నులు చెల్లిస్తున్నామని, తమకు ఏ అభివృద్ధీ చేయడం లేదని రేకుర్తివాసులు ఆవేదన చెందుతున్నారు. విజయదుర్గ కాలనీలో ఉన్న మట్టి రోడ్డులో రోడ్డుకిరువైపులా ముళ్లచెట్లు ఏపుగా పెరిగి రాకపోకలకు ఆటంకం కలిగిస్తున్నాయి. రాత్రి వేళల్లో బాటసారులు నడవలేక పోతున్నారు. విజయదుర్గ కాలనీ రోడ్డు నంబరు 2 నుంచి 6 వరకు అదే పరిస్థితి. ముళ్ల చెట్లు పెరగడంతో డ్రైనేజీ కనిపించక ప్రయాణం నరక ప్రాయంగా మారిపోయింది. రోడ్డు నంబరు 8లోనూ ఇదే పరిస్థితి ఉందని కాలనీ వాసులు పేర్కొంటున్నారు. ఈ విషయంపై ఇప్పటికే మున్సిపల్ అధికారులకు వినతి పత్రాలు అందించామని స్పందించడం లేదని, ఇప్పటికైనా సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

గోడు పట్టించుకునేవారు కరువు



- నాంపల్లి శంకర్, హనుమాన్‌నగర్

నగర పాలక సంస్థలో విలీనమైన రేకుర్తివాసుల గోడు పట్టించుకునేవారే కరువయ్యారు. రోడ్లు, డ్రైనేజీలు లేవు. రోడ్డు కిరువైపులా పెరిగిన ముళ్ల చెట్లతో ఇబ్బందులు పడుతున్నాం.

పన్నులు మాత్రం పెరిగాయి



- దుర్గం మోహన్

నగరపాలక సంస్థలో విలీనమైన రేకుర్తి గ్రామస్థులకు పన్నులు మాత్రం పెరిగాయి. అభివృద్ధి కరువైంది. నగర పాలక సంస్థలో విలీనమైన నాటి నుంచి ఏ అభివృద్ధీ జరగడం లేదు. ఇప్పటికైనా అధికారులు సమస్యలను పరిష్కరించాలి.

చందా ఆస్పత్రిలో రాయితీపై శస్త్ర చికిత్సలు



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ చందా శ్రీనివాస్‌రావు

సుభాష్‌నగర్, అక్టోబరు 13(ఆంధ్రజ్యోతి): చందా ట్రామా న్యూరో కేర్ 6 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రాయితీపై శస్త్ర చికిత్సలు చేయనున్నట్లు ఆస్పత్రి చైర్మన్, ప్రముఖ న్యూరో సర్జన్ డాక్టర్ చందా శ్రీనివాస్‌రావు తెలిపారు. సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆస్పత్రి ప్రారంభించి ఆరేళ్లు పూర్తయ్యాయని, సామాజిక బాధ్యతగా ప్రజలకు సాధ్యమైనంత మేరకు తమ వంతు సహాయం చేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టామని అన్నారు. సమాజంలోని ప్రతీ ఒక్కరికి నాణ్యమైన వైద్యసేవలు అందించాలనే లక్ష్యంతో ఈనెల 14 నుంచి 31 వరకు ప్రత్యేక ప్యాకేజీలను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు చెప్పారు. ప్యాకేజీలో భాగంగా రెండు లక్షల రూపాలయల విలువైన వెన్నెముక ఆపరేషన్ కేవలం రూ.66,666లకు, మెదడు ఆపరేషన్ కేవలం లక్ష రూపాయలకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇప్పటికే చందా ట్రస్టు ద్వారా అనేక సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. గతంలో ఉచిత సర్జరీలతోపాటు హైదరాబాద్‌లో చేయలేని క్లిష్టమైన ఆపరేషన్లను తమ ఆస్పత్రిలో విజయవంతంగా నిర్వహించామన్నారు. పేద విద్యార్థులకు విద్యాసహాయం, రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా ప్రజలకు అవగాహన కల్పిస్తూ హెల్మెట్లను ఉచితంగా అందజేశామన్నారు. అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆస్పత్రి వైద్యులు డాక్టర్ లీలాశర్వాణి, డాక్టర్ స్వాతి, ఏవో శంకర్‌రావు పాల్గొన్నారు.

అల్ఫోర్స్‌కు అత్యుత్తమ సీబీఎస్‌ఈ పాఠశాల అవార్డు



అవార్డు అందుకుంటున్న అల్ఫోర్స్ అధినేత డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి

భగత్‌నగర్, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): అల్ఫోర్స్ విద్యాసంస్థకు అత్యుత్తమ సీబీఎస్‌ఈ పాఠశాల అవార్డు దక్కింది. రాష్ట్ర విద్యారంగంలో అల్ఫోర్స్ విద్యాసంస్థలు చేస్తున్న కృషికి గుర్తింపు లభించింది. హైదరాబాద్‌లో గ్లోబల్ ట్రైంఫ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ఇండియా కంక్లేవ్ సమావేశంలో రాజకీయ ప్రముఖులు సముద్రాల వేణుగోపాలచారి, సంస్థ ప్రతినిధులు విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవార్డు రావడానికి కృషి చేసిన సిబ్బందికి, చేయూతనందిస్తున్న తల్లిదండ్రులకు అవార్డును అంకితమిస్తున్నట్లు చెప్పారు. విద్యాసంస్థల్లో విద్యా, క్రీడలపై అనుసరిస్తున్న విధానాలతో జాతీయ అంతర్జాతీయ స్థాయిలో అల్ఫోర్స్‌కు పురస్కారాలు లభిస్తున్నాయన్నారు. అల్ఫోర్స్ విద్యాసంస్థలు తెలంగాణ, మహారాష్ట్రకు వన్నె తెస్తున్నాయన్నారు. సంస్థ ప్రతినిధులు, విద్యాసంస్థల యాజమాన్యాలు తదితరులు పాల్గొన్నారు.

సైన్స్ డ్రామా ఫెస్టివల్‌లో 'మానేరు' విద్యార్థుల ప్రతిభ

కరీంనగర్‌టౌన్, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన జిల్లాస్థాయి సైన్స్ డ్రామా ఫెస్టివల్‌లో మానేరు సీబీఎస్‌ఈ పాఠశాల విద్యార్థులు సత్తా చాటి తృతీయ స్థానంలో నిలిచినట్లు విద్యాసంస్థల అధినేత కడారి అనంతరెడ్డి తెలిపారు. స్మార్ట్ అగ్రికల్చర్ అనే నాటిక ప్రదర్శన ఆకట్టుకుందన్నారు. తృతీయ బహుమతి సాధించిన విద్యార్థులు ఉమ, క్రితిక, మధు స్వరణి, చైత్ర, ఇషాన్, రెహాన్, అమీన్, సర్వర్, ధృవ్, క్రిష్ వర్షిత్‌ను సోమవారం అభినందించారు. విద్యాసంస్థల డైరెక్టర్ కడారి సునీతారెడ్డి, ప్రిన్సిపాల్ పాల్గొన్నారు.

బ్రిడ్జి నిర్మించాలి

జమ్మికుంట రూరల్, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): మడిపల్లి-చెల్పూరు గ్రామాల మధ్య రైల్వే అధికారులు ముందుగా ప్లానింగ్ చేసిన ప్రకారం బ్రిడ్జి నిర్మించాలని ఇరుగ్రామాల ప్రజలు సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. కొంతమంది కావాలనే బ్రిడ్జిని అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. గ్రామస్థులు వ్యవసాయ పనుల నిమిత్తం నిత్యం రైల్వేగేట్ దాటుతుంటారని, త్వరగా బ్రిడ్జి నిర్మించాలని కోరారు.

కఠోర శ్రమ ఉద్యోగ సాధనకు ఉపకరణం

గణేశ్‌నగర్, అక్టోబరు 13(ఆంధ్రజ్యోతి): కఠోర శ్రమ, ఉన్నత లక్ష్యాలు ఉద్యోగ సాధనకు ఉపకరణాలని ఎస్సారార్ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కల్వకుంట రామకృష్ణ అన్నారు. ఇన్ఫోసిస్ ఫౌండేషన్ బెంగళూరు వారి సౌజన్యంతో 30 రోజుల ఉన్నతి ఎంప్లాయిబిలిటీ స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం ముగింపు సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడారు. కార్యక్రమాన్ని పూర్తి చేసుకున్న విద్యార్థులను అభినందించారు.

డీసీసీ అధ్యక్ష పదవికి భారీగా దరఖాస్తులు

(5వ పేజీ తరువాయి)

ఆ ప్రక్రియను చేపట్టారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్ష పదవికి 32 మంది, నగర అధ్యక్ష పదవికి 22 మంది డీసీసీ కార్యాలయ కార్యదర్శులు న్యాత శ్రీనివాస్, దొంత గోపికి దరఖాస్తులు అందజేశారు.

● జిల్లా అధ్యక్ష పదవికి దరఖాస్తు చేసుకున్న వారు

ప్రస్తుత సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, ఆర్టీఏ సభ్యుడు పడాల రాజు, మాజీ విప్, ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్‌రావు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్‌రెడ్డి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సత్యప్రసన్నరెడ్డి, టీపీసీసీ సెక్రెటరీలు వైద్యుల అంజన్‌కుమార్, కాశిపాక రాజేశ్, హౌస్‌ఫెడ్ మాజీ చైర్మన్ బొమ్మ శ్రీరాంచక్రవర్తి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆకారపు భాస్కర్‌రెడ్డి, అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి నరేందర్‌రెడ్డి, రుద్ర సంతోష్‌కుమార్, ప్యాట రమేశ్, రైతు విభాగం మాజీ అధ్యక్షుడు పత్తి కృష్ణారెడ్డి, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు పులి అంజనేయులు, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు తాజొద్దీన్, బత్తిని శ్రీనివాస్‌గౌడ్, నెల్లి నరేశ్, మాచర్ల ప్రసాద్, దాసరి భూమయ్య, తిప్పారపు సంపత్, మహ్మద్ కలీమొద్దీన్, మ్యాకల రవీందర్, సయ్యద్ జమాలొద్దీన్, మూల జైపాల్, మహ్మద్ అబ్దుల్ సలాం, ఎస్‌కె సిరాజ్‌హుస్సేన్, శ్రీపురం నాగ ప్రసాద్, దీకొండ శేఖర్, గూడెపు సారంగపాణి, చర్ల పద్మ

● నగర అధ్యక్ష పదవికి..

వైద్యుల అంజన్‌కుమార్, బానోతు శ్రావణ్‌నాయక్, ముల్కల ప్రవీణ్, షబానా మహ్మద్, కొరివి అరుణ్‌కుమార్, మహ్మద్ తాజొద్దీన్, మాచర్ల ప్రసాద్, ముజీబ్‌హుస్సేన్, కంకణాల అనిల్‌కుమార్, సర్దార్ దనాసింగ్, మహ్మద్ అబ్దుల్ సలాం, అస్తపురం రమేశ్, ఎస్‌కె సిరాజ్‌హుస్సేన్, మహ్మద్ జమాలొద్దీన్, అబ్దుల్ రహమాన్, బోనాల శ్రీనివాస్, కొట్టె ప్రభాకర్, దీకొండ శేఖర్, గడ్డం శ్రీనివాస్, వీర దేవందర్‌పటేల్, మహ్మద్ ఇంతియాజ్ అలీ.

ఈ దరఖాస్తులన్నింటిని ఏఐసీసీ, టీపీసీసీ పరిశీలకులకు డీసీసీ అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణ సమక్షంలో అందజేశారు. పరిశీలకులు కాంగ్రెస్ నేతలతో బేటీ కావడంతోపాటు వివిధ ప్రాంతాల్లో పర్యటించి ఆయా పదవులకు దరఖాస్తు చేసుకున్న వారిలో ఎవరైతే బాగుంటుంది అన్న విషయాన్ని అడిగి తెలుసుకుంటారు. ఆ తర్వాత ఆయా పదవులకు ఆరు పేర్లతో అధిష్ఠానానికి నివేదిక సమర్పిస్తారు. వాటిని టీపీసీసీ పరిశీలించి ఏఐసీసీ ఆమోదంతో జిల్లా, నగర అధ్యక్షులను ప్రకటిస్తుంది. ఈ నెలాఖరులోగా ఈప్రక్రియ పూర్తయి కాంగ్రెస్‌కు కొత్త జిల్లా, నగర అధ్యక్షులు బాధ్యతలు చేపట్టే అవకాశమున్నది.

ఎక్స్‌టెన్షనా... ఎన్నికలా....!

(5వ పేజీ తరువాయి)

కేసులన్నింటిపై విచారణ జరిపిన కోర్టు మంగళ వారం తీర్పు ఇచ్చే అవకాశముందని, కోర్టు తీర్పు ఇస్తే ఎన్నికలు నిర్వహిస్తామని అధికారులు చెబుతున్నారు. ఎనిమిది సంవత్సరాలుగా పాలకవర్గ ఎన్నికలు నిర్వహించక పోవడంబ్యాంకుపై ప్రభావం పడుతోందని, వెంటనే ఎన్నికలు నిర్వహించాలని అటు సభ్యులు కోరుతున్నారు. ఎన్నికలు నిర్వహించడం, ప్రస్తుత పాలకవర్గ పదవీకాలం పొడగించడం లేదా కొత్త కమిటీని నియమించడం మంత్రి పొన్నం ప్రభాకర్, ఇన్‌చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావుపై ఆధారపడి ఉంటుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

జాతీయస్థాయి స్కేటింగ్‌కు బిర్లా విద్యార్థిని



విద్యార్థినిని అభినందిస్తున్న ప్రిన్సిపాల్

కరీంనగర్ రూరల్, అక్టోబరు 13(ఆంధ్రజ్యోతి): కరీంనగర్ శివారు బొమ్మకల్‌లోని బిర్లా ఓపెన్ మైండ్స్ ఇంటర్నేషనల్ స్కూల్ 6వ తరగతి విద్యార్థిని శ్రీహన్సీ జాతీయస్థాయి రోలర్ స్కేటింగ్‌కు ఎంపికైనట్లు కోచ్ సాయిరామన్ తెలిపారు.రాష్ట్రస్థాయి పోటీల్లో రజత పతకం సాధించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినికి చైర్మన్ దాసరి ప్రశాంత్‌రెడ్డి ప్రిన్సిపాల్ డాక్టర్ బబిత విశ్వనాథన్ అభినందనలు తెలిపారు.

క్రీడాకారులను అభినందించిన టీఎన్‌జీవో అధ్యక్షుడు

సుభాష్‌నగర్, అక్టోబరు 13(ఆంధ్రజ్యోతి): కరాటే ఇన్‌స్ట్రక్టర్ అన్వర్‌ఖాన్ కుమారులు ఫర్హాన్‌ఖాన్, అర్మాన్‌ఖాన్‌ను టీఎన్‌జీవో జిల్లా అధ్యక్షుడు, ఎంప్లాయీస్ జేఏసీ జిల్లా చైర్మన్ దారం శ్రీనివాస్‌రెడ్డి అభినందించారు. ప్రపంచ కరాటే మాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చెన్నైలో నిర్వహించిన బోధి వరల్డ్ రికార్డ్‌లో ప్రశంస పత్రాలు అందుకున్నారు. టీఎన్‌జీవో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సర్దార్ హర్మిందర్‌సింగ్, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు కోట రామస్వామి, కార్యదర్శి శంకర్‌రాజు, కోటేశ్, మల్లేశం పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

గణేశ్‌నగర్, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి), కరీంనగర్‌లో ఫ్రెరియా ఫియెస్టా2, స్వదేశీ ఉత్సవం (క్యాంపస్ ఎకో బజార్ ఫర్ స్వదేశీ దీపావళి) పేరుతో ఈ నెల 17న చేపట్టనున్న కార్యక్రమ పోస్టర్‌ను శాతవాహన విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ ఉమేష్ కుమార్ సోమవారం ఆవిష్కరించారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డి.వరలక్ష్మి మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహిస్తూ పర్యావరణ పరిరక్షణలో భాగస్వామ్యం కావాలన్నారు. ఎకో బజార్ విద్యార్థులకు సృజనాత్మకత, వ్యాపార అవగాహన, సామాజిక బాధ్యతను నేర్పుతుందన్నారు. పరీక్షల నియంత్రణాధికారి డా. శ్రీనివాస్ రెడ్డి, సహాయ పరీక్ష నియంత్రణాధికారి డా.రాజని దేవి తదితరులు పాల్గొన్నారు.

టపాసుల వ్యాపారానికి జీఎస్టీ లైసెన్స్ తప్పనిసరి

హుజూరాబాద్, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో టపాసుల వ్యాపారం చేసే దుకాణ యజమానులు జీఎస్టీ లైసెన్స్ తప్పకుండా తీసుకొని వ్యాపారం చేయాలని డిప్యూటీ స్టేట్‌గూడ్స్ అండ్ సర్వీస్ టాక్స్ అధికారి మహ్మద్ ముజాహిద్ హుస్సేన్ అన్నారు. సోమవారం హుజూరాబాద్‌లో ఆయన మాట్లాడుతూ టపాసులు దుకాణదారుల వద్ద నుంచి వినియోగదారుడు కొనుగోలు చేస్తే తప్పకుండా జీఎస్టీ బిల్లు ఇవ్వాలన్నారు. వ్యాపారం చేసిన తర్వాత దానికి సంబంధించిన పూర్తి వివరాలతో జీఎస్టీ కార్యాలయంలో డాటా సబ్మిట్ చేయాలన్నారు. అలాగే ప్రభుత్వానికి చెల్లించాల్సిన టాక్స్ వెంటనే చెల్లించాలని కోరారు.

ప్రపంచ పాస్టర్ల దినోత్సవం

హుజూరాబాద్, అక్టోబరు13(ఆంధ్రజ్యోతి): హుజూరాబాద్ పట్టణంలోని అగాపే ప్రార్థన మందిరంలో ప్రపంచ పాస్టర్ల దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ అధ్యక్షుడు పాస్టర్ నాగిశెట్టి డానియల్, డోర్కా రాణి దంపతులను పాస్టర్లు సన్మానించారు. పాస్టర్లు ఎలీషా, డేవిడ్‌రాజ్, పీఆర్ నెల్సన్, ప్రేమ్‌కుమార్, అశోక్, జోసెఫ్ పాల్గొన్నారు.

మున్సిపల్ అధికారులపై కలెక్టర్‌కు ఫిర్యాదు

చొప్పదండి, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): చొప్పదండి మున్సిపల్ అధికారులపై మాజీఎంపీపీ వల్లాల కృష్ణహరి సోమవారం జిల్లా కలెక్టర్‌కు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. మున్సిపల్ పరిధిలోని 9వ వార్డులో హైవేకు అనుకుని ఉన్న తనభూమిలో డ్రైనేజీ నిర్మాణపనులను నిలిపి వేశారని, పని గురించి ఎన్నిసార్లు మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదన్నారు. పరిసర ప్రాంతాల్లో ఇళ్లల్లోకి మురికి నీరు చేరుతోందని, డ్రైనేజీ పనులు చేపట్టి, మున్సిపల్ అధికారులపై చర్యలు చేపట్టాలని కోరారు.

● సర్వేయర్‌పై ఫిర్యాదు..

సమాచారం లేకుండా ఎలాంటి నోటీసు ఇవ్వకుండా తమ భూమిలో హద్దురాళ్లను మండల సర్వేయర్ పాతించాడని మండలంలోని చిట్యాల పల్లికి చెందిన ఎన్నమనేని ప్రణీత జిల్లాకలెక్టర్‌కు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. భూమిలో అక్రమంగా హద్దురాళ్లు వేయించాడని, వెంటనే సర్వేయర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు.

రేపటి నుంచి గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

సైదాపూర్, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అన్ని గ్రామాల్లో బుధవారం నుంచి ఆయాగ్రామాలకు కేటాయించిన షెడ్యూల్ ప్రకారం పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయనున్నట్లు పశువైద్యాధికారి డాక్టర్ సీహెచ్ విజేందర్‌రావు తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ పాడిరైతులు తమ ఆవులు, బర్రెలు మూడు నెలలు దాటిన లేగలు, దూడలకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలన్నారు.

● గ్రామాల వారీగా షెడ్యూల్..

అక్టోబరు 15న వెన్కేపల్లి, 16న సైదాపూర్, 17న జాగీర్‌పల్లి, 18న దుద్దెనపల్లి, 20న ఘనపూర్, 22న రాయికల్, 23న రాయికల్ తండా, 24న వెంకటేశ్వర్లపల్లి, 25న ఆకునూర్, 27న పెర్కపల్లి, గొల్లగూడెం, 28న సర్వాయిపేట, 29న ఎలబోతారం, 30న రాములపల్లి, 31న ఎల్లంపల్లి గ్రామాలలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడం జరుగుతుందన్నారు. నవంబరు 1న గుజ్జులపల్లి, 3న గొడిశాల, 4న నల్లరామయ్యపల్లి, 5న బొమ్మకల్, 6న అమ్మనగుర్తి, గుండ్లపల్లి, 7న వెన్నంపల్లి, 8న ఎక్లాస్‌పూర్, 10న ఆరెపల్లి, 11న లస్మన్నపల్లి, 12న సోమారం, గర్రెపల్లి, 13న రాంచంద్రాపూర్, కురుమపల్లి గ్రామాలలో పాడి పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడం జరుగుతుందన్నారు.

చొప్పదండి: మండలంలో 15న గుమ్లాపూర్, 16న వెదురుగట్టు, 17న కాట్నపల్లి, 18న కోనేరుపల్లి, 22,23న ఆర్నకొండ, 24న కొలిమికుంట, 25న భూపాలపట్నం, 27, 28న పెద్దకుర్మపల్లి, 29న మంగళపల్లి, 31న చాకుంట, నవంబరు 3,4న సాంబయ్యపల్లి, 6,7న రేవెల్లి, 8నచాకుంట, 10,11న రుక్మాపూర్,12,13న చొప్పదండి, 14న చిట్యాలపల్లిలో గాలికుంటు నిరోధక టీకాలు వేస్తున్నట్లు పశువైద్యాధికారి శశికాంత్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

హుజూరాబాద్‌రూరల్: మండల వ్యాప్తంగా ఈనెల 15నుంచి ఉచితంగా గాలికుంటు నివారణ టీకాల పంపిణీ కార్యక్రమం ప్రారంభం కానున్నట్లు మండల పశువైద్యాధికారి డాక్టర్ రవీందర్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పాడి రైతులు తప్పనిసరిగా గాలికుంటు నివారణ టీకాలను వేయించాలని కోరారు.

కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు



ముత్యాల పందిరి వాహనంపై స్వామివారు

కరీంనగర్ కల్చరల్, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి):జిల్లా కేంద్రంలోని యజ్ఞ వరాహస్వామిక్షేత్రంలో బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. సోమవారం ఉదయం హనుమద్వాహనంపై శ్రీవారు కనువిందు చేశారు. అనంతరం మహాభిషేకం, సాయంత్రం డోలోత్సవం నిర్వహించారు. రాత్రి ముత్యాల పందిరి వాహనారూఢుడై అనుగ్రహించారు. సర్వవైదిక సంస్థానం మేనేజింగ్ ట్రస్టీ శ్రీభాష్యం వరప్రసాద్ పాల్గొన్నారు.

ఓటు చోరీపై సంతకాల సేకరణ

ఇల్లందకుంట, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి వొడితెల ప్రణవ్ ఆదేశాలతో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సోమవారం ఓటు చోరీపై సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా పార్టీ మండలాధ్యక్షుడు పెద్దికుమార్ మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం అప్రజాస్వామిక విధానాలతో దేశప్రజలను దయనీయమైన స్థితిలోకి నెడుతోందన్నారు. నాయకులు సంపత్, రామకృష్ణ, రాజయ్య, స్వామి, వీరారెడ్డి, రమేష్, పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ నాయకులపై కేసు నమోదు చేయాలి



బీఆర్‌ఎస్ నాయకులపై ఫిర్యాదు చేస్తున్న బీజేపీ నాయకులు

హుజూరాబాద్‌రూరల్/ఇల్లందకుంట/వీణవంక/జమ్మికుంట, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులపై కేసు నమోదు చేయాలని సోమవారం బీజేపీ నాయకులు ఇల్లందకుంట, వీణవంక, జమ్మికుంట పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడు రోజులుగా బీఆర్‌ఎస్ నాయకులు ఉద్దేశపూర్వ కంగా ఈటల రాజేందర్‌పై అనుచితవ్యాఖ్యలు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో నాయకులు దెబ్బట రాజు, బోయిని నారాయణ, రేణికుంట్ల కుమార్, సతీష్‌యాదవ్, వీణవంకలో బీజేపీ నాయకులు మోటం వెంకటేష్,మ్యాకల సమ్మిరెడ్డి,దొమ్మటి రాజమల్లు,చొప్పరి సారయ్య, జమ్మికుంటలో బీజేపీ నాయకుడు అశోక్, మాజీ జట్పీటీసీ డాక్టర్ శ్రీరామ్‌శ్యామ్, నాయకులు నారాయణ, మహేష్, వెంకటేష్, రాములు, అనిల్, సతీష్, సంపత్, హుజూరాబాద్ రూరల్ లో ఫిర్యాదు చేసిన వారిలో ఓబీసీ మోర్చా బీజేపీ మండలాధ్యక్షుడు మండల సాయిబాబా, నాయకులు మురాద్ హుస్సేన్, ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

అర్థమయ్యేలా బోధించాలి

హుజూరాబాద్ రూరల్, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు అర్థమయ్యేలా ఉపాధ్యాయులు పాఠ్యాంశాలను బోధించాలని ఎంఈవో భూపతి శ్రీనివాస్ అన్నారు. మండలంలోని సింగాపూర్ కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో హుజూరాబాద్, శంకరపట్నం, సైదాపూర్ మండలాలకు సంబంధించిన గణిత, భౌతికశాస్త్ర ఉపాధ్యాయులకు ఎ బుక్ ఆన్ డిజిటల్ లెర్నింగ్ శిక్షణ నిర్వహించారు. గణిత, భౌతికశాస్త్రాల బోధన విద్యార్థులకు ఎంతో కీలకమన్నారు. ప్రాక్టికల్ పద్ధతిలో విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధించాలన్నారు.

కాంగ్రెస్ బాకీ కార్డులు పంపిణీ



బాకీ కార్డు పంపిణీ చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

గన్నేరువరం, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలులో విఫలమైందని ఆరోపిస్తూ బీఆర్‌ఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలో ప్రజలకు కాంగ్రెస్ బాకీ కార్డులను పంపిణీ చేస్తూ వినూత్న ప్రచారం నిర్వహించారు. ఇంటింటా తిరుగుతూ బాకీ కార్డుల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు గంప వెంకన్న, మాజీ జడ్పీటీసీ మాడుగుల రవిదర్ రెడ్డి, నాయకులు పుల్లెల లక్ష్మణ్, మీసాల ప్రభాకర్, సుధాకర్, అంజనేయులు, అనిల్, సురేష్, ప్రశాంత్, శ్రీనివాస్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

579 ఇంటి నంబర్లు రద్దు

కరీంనగర్ టౌన్, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): నగరపాలక సంస్థ పరిధిలోని 66 డివిజన్లలో తప్పుడు డాక్యుమెంట్లతో పొందిన 579 ఇంటి నంబర్లను సమగ్ర పరిశీలన చేసి రద్దు చేసినట్లు మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ ఖాదర్‌మొహినుద్దీన్ తెలిపారు. వార్డు అధికారులు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, రెవెన్యూ అధికారులు చేసిన సమగ్ర విచారణలో అసత్య సమాచారం, తప్పుడు డాక్యుమెంట్ల ద్వారా మున్సిపల్ కార్పొరేషన్ నుంచి తీసుకున్నట్లుగా గుర్తించిన 579 మంది ఇంటి నంబర్లను సీడీఎంఏ, కలెక్టర్ ఆమోదంతో రద్దు చేశామన్నారు. ఇంటి నబర్లు రద్దయినవారు అభ్యంతరాలు ఉంటే ఆధారాలతో కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



వినతిపత్రం చూపుతున్న కార్మికులు

సుభాష్‌నగర్, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ ప్రభుత్వ పాఠశాలల మధ్యాహ్న భోజన వంట కార్మికుల సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి బాబాయమ్మ కోరారు. సోమవారం ప్రజావాణిలో కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వంటకు గ్యాస్ సౌకర్యం లేదని, గదులు సరిగ్గాలేవని, కొన్ని పాఠశాలల్లో హెడ్ మాస్టర్లు కార్మికులను తొలగించి తమకు నచ్చిన వారిని పనిలో పెట్టుకుంటున్నారని ఆరోపించారు. తొలగించిన వారిని తిరిగి పనిలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు.